To reduce the allotment of Rs. 4,19,50,800 for Welfare of Scheduled Tribes etc. by Rs. 100

To urge on the Government to provide house sites to the Dudekula Families of Padamatipalam village, Kovur Taluq, Nellore District.

To reduce the allotment of Rs. 4,19,50,800 for Welfare of Scheduled Tribes etc. by Rs. 100

To urge on the Government to provide house sites to the Pallikapulu of Pallipalam Mektapuram village, Kovur Taluq, Nellore Dist.

To reduce the allotment of Rs. 4,19,50,800 for Welfare of Scheduled Tribes etc. by Rs. 100

To urge on the Government to provide house sites to the Pallikapulu of Pallipalam L/o Annareddipalam village, Kovur Taluq Nellore Dist.

To reduce the allotment of Rs. 4,19,50,800 for Welfare of Scheduled Tribes etc. by Rs. 100

To urge on the Government to provide extension of house sites to the Harijans of Pallipad village, Nellore District.

To reduce the allotment of Rs. 4,19,50,800 for Welfare of Scheduled Tribes etc. by Rs. 100

To urge on the Government to provide additional house sites to the Harijans of Chinacherukur village, Nellore District.

To reduce the allotment of Rs. 4,19,50,800 for Welfare of Scheduled Tribes etc by Rs. 100

To urge on the Government to provide extension of house sites to the Harijans of Pedur village Nellore Dt.

To reduce the allotment of Rs. 4,19,50,800 for Welfare of Scheduled Tribes etc. by Rs. 100

For the failure of the Government to pay Rs. 300/- to the Midday meals contractor of Social Welfare Elementary School of Siddanakondur village Kavali Taluq Nellore District for the last several years.

To reduce the allotment of Rs. 4,19,50,800 for Welfare of Scheduled Tribes etc. by Rs. 100

For the abnormal delay of the Government to pay Rs. 1,486/- to the midday meals contractor of Social Welfare Elementary School of Jirravaripalam Villag Kavali Taluq. Nellore since long time.

To reduce the allotment of Rs. 4,19,50,800 for Welfare of Scheduled Tribes etc. by Rs. 100

For the failure of the Government to pay Rs. 1,500/- to the midday meals contractor of Social Welfare Elementary School, Chinakraka Village, Kavali Taluq Nellore District Since a very long time.

To reduce the allotment of Rs. 4,19,50,800 for Welfare of Scheduled Tribes etc. by Rs. 100

To urge on the Government to provide pathway to go to burial ground to the Harijans of Chinapalam village, Nellore District.

To reduce the allotment of Rs. 4,19,50,800 for Welfare of Scheduled Tribes etc. by Rs. 100

To urge on the Government to provide additional house sites to the Harijans of Zudukurpet village, Nellore taiuq and district.

To reduce the allotment of Rs. 4,19,50,800 for Welfare of Scheduled Tribe by Rs. 100

For the abnormal delay of the Government for the last 10 years, to provide additional village sites to the Harijans of Kudithipalam village Nellore Taluq and District.

To reduce the allotment of Rs. 4,19,50,800 for Welfare of Scheduled Tribe by Rs. 100

To urge on the Government to provide house sites to the Harijans of Kodurpad, Nellore Taluq and District.

To reduce the allotment of Rs. 4,19,50,800 for Welfare of Scheduled Tribes etc. by Rs. 100

హరిజనులకు, గిరిజనులకు, తదితరవెనుకబడిన జాతులవారికి, యిండ్లవసతి మంచి నీళ్లబావులు, స్మశానస్థలములు, మరుగుదొడ్లు, వసతులు యేర్పాట్లు చేయుటలోను, స్కాలర్‌షిప్పులు, బోర్డింగు గృహంట్లు మంజూరు చేయుటలోను జరుగుచున్న జాప్యమును గూర్చి నిరసించుటయేకాక, పై తరగతుల ఉద్యోగుల నియామకములోను, వారి ప్రమోషన్‌లోను, జరుగుచున్న అన్యాయమును అంటరాని తన నిర్మూలన చట్టము అమలు జరుగుచున్న విఫలతను గూర్చి, గాఢ విచారమును తెల్పుటకు.

To reduce the allotment of Rs. 4,19,50,800 for Welfare of Scheduled Tribes etc. by Rs. 100

To express disagreement for the abnormal delay of the Government to provide house sites to the Harijans of veguru viliage, Kovur taluq Nellore District.

To reduce the allotment of Rs. 4,19,50,800 for Welfare of Scheduled Tribes etc. by Rs. 100

To express disagreement for the abnormal delay of the Government to privide house sites to the Harijans of Potu reddipalem village, Kovur Taluq. Nellore District.

To reduce the allotment of Rs. 4,19,50,800 for Welfare of Scheduled Tribes etc. by Rs. 100

To express disagreement for the abnormal delay of the Government to provide house sities to the Harijans of Kothavangallu Village Kovur Taluq Nellore District.

To reduce the allotment of Rs. 4,19,50,800 for Welfare of Scheduled Tribes etc. by Rs. 100/-

To urge on Government to provide drinking water well to the Harijans of Srirangarajapuram Village, Kovur Taluq, Nellore District.

To reduce the allotment of Rs. 4,19,50,800 for Welfare of Scheduled Tribes etc. by Rs. 100/-

To urge on Government to provide House sites for (Extenstion) in S. No. 155, Rebala Village, Kovur Taluq, Nellore District as it is pending since a long time.

To reduce the allotment of Rs. 4,19,50,800 for Welfare of Scheduled Tribes etc. by Rs. 100/-

To urge on Government to provide extension house site to the Harijans of North Rajupalem, Kovur Taluq, Nellore Dist.

To reduce the allotment of Rs. 4,19,50,800 for Welfare of Scheduled Tribes etc. by Rs. 100/-

To urge on Government to help the Harijans of Duvur village, Kovur Taluq, Nellore Dtstrict, financially for the purpose of levelling the village site which is low lying.

To reduce the allotment of Rs. 4,19,50,800 for Welfare of Scheduled Tribes etc. by Rs. 100/-

To urge on Government to provide extenstion of village sites to the Harijans for house site of Challyapalem village, Kovur Taluq, Nellore District.

To reduce the allotment of Rs. 4,19,50,800 for Welfare of Scheduled Tribes etc. by Rs. 100/-

To urge on Government to provide house sites to the Harijans of Miklimpet, h/o Yellayapalem, Kovur Taluq, Nellore District.

To reduce the allotment of Rs. 4,19,50,800 for Welfare of Scheduled Tribes etc. by Rs. 100/-

To express disagreement for the unsatisfactory progress pertaining to the work connected with the reclamation of the Yanadies in the State.

To reduce the allotment of Rs. 4,19,50,800 for Welfare of Scheduled Tribes etc. by Rs. 100/-

To urge on Government for the formation of a road from Tada to Sriharikota Island of Nellore District.

To reduce the allotment of Rs. 4,19,50,800 for Welfare of Scheduled Tribes etc. by Rs. 100/-

For the abnormal delay of the Government to provide house sites to the Harijans of Narlamitta, h/o Mambothu village, Sullurpet Taluq, Nellore for the last several years.

To reduce the allotment of Rs. 4,19,50,800 for Welfare of Scheduled Tribes etc by Rs. 100/-

To urge on the Government to provide house sites to to the Harijans of Parlapalli village, Kovur Taluq, Nellore Dist.

To reduce the allorment of Rs. 4,19,50,800 for Welfare of Scheduled Tribes etc. by Rs. 100/-

To urge on the Government to provide pathway to the Harijans of Gottadapalem Village, Kovur Taluq, Nellore Dist. to go to their burial ground.

To reduce the allotment of Rs, 4,19,50,800 for Welfare of Scheduled Tribes etc by Rs. 100/-

To urge on the Government to acquire S. No. 255/ B & c of Duvvur village, Kovur Taluq, Nellore District for extension of village site to the Harijans of the Village

To reduce the allotment of Rs 4,19,50 800 for Welfare of Scheduled Tribes etc, by Rs. 100/-

To urge on the Government to provide house sites to the Harijans of Venkanapuram Village, Kovur, Nellore District.

To reduce the allotment of Rs. 4,19,50,800 for Welfare of Scheduled Tribes etc. by Rs. 100/-

To urge on the Government to provide house sites to the Harijans of Byreddipalam h/o Anemadugu village, Kavali Taluq, Nellore District.

To reduce the allotment of Rs. 4,19.50,800 for Welfare of Scheduled Tribes etc. by Rs. 100/-

To urge on the Government to provide house sites to the Harijans of Jangalgunta h/o Mannemuthur Village, Sullurpet Taluq, Nellore District.

To reduce the allotment of Rs. 4,19,50,800 for Welfare of Scheduled Tribes etc· by Rs. 100/-

To urge on the Government to provide house sites to the Harijans of Leguntapad, Arundathiyapalam, Kovur Taluq, Nellore District.

To reduce the allotment of Rs. 4,19,50,800 for Welfare of Schcduled Tribes etc. by Rs. 100/-

To urge on the Government to provide house sites to the Harijans (Arundathiyas) of Chowkacherla Village, Kovur Taluk, Nellore District.

To reduce the allotment of Rs. 4,19,50,800 for Welfare of Scheduled Tribes etc. by Rs. 100/-

For the abnormal delay for the payment of Social Welfare School building rent to the Management at Alganipadu village, Kovur Taluq, Nellore District.

To reduce the allotment of Rs. 4,19,50,800 for Welfare of Scheduled Tribes etc. by Rs. 100/-

To urge on the Government to assign S. No. 292 etc to the Harijans of Alanaripad village, Kovur Taluq, Nellore District for the purpose of House sites.

To reduce the allotment of Rs. 4,19,50,800 for Welfare of Scheduled Tribes etc by Rs. 100/-

To discuss the abnormal delay of the Government to provide house sites to the Harijans of Toderu Village, Atmakur Taluk, Nellore District.

To reduce the allotment of Rs. 4,19,50,800 for Welfare of Scheduled Tribes etc., by Rs 100/-

To urge on the Government to provide house sites to the Harijans of Varlla village, Kovur Teluq, Nellore District

To reduce the allotment of Rs 4,19,50,800 for Welfare of Scheduled Tribes etc , by Rs. 100/-

To urge on the Government to provide house sites to the Harijans of Dampur village, Kovur Taluq, Nellore District.

To reduce the allotment of Rs. 4,19,50,800 for Welfare of Scheduled Tribes etc., by Rs. 100/-

To urge on the Government to grant S. No. 46 to the Harijans for their house sites at Jammipalam H/o Danmadugu village, Kovur Taluk, Nellore District.

To reduce the allotment of Rs. 4,19,50,800 for Welfare of Scheduled Tribes etc., by Rs. 100/-

To urge on the Government to provide house sites to the Harijans of Rangacharula Khandriga h/o Brahmadevam village, Nellore taluq and district.

To reduce the allotment of Rs. 4,19,50,800 for Welfare of Scheduled Tribes etc. by Rs. 100/-

To urge on the Government to provide house sites to the Harijans of Maktapuram village, Kovur Taluq. Nellore District.

To reduce the allotment of Rs. 4,19,50,800 for Welfare of Scheduled Tribes etc., by Rs. 100/-

To urge on the Government to provide additional extension of house sites to the Harijans of Narayanreddipet village, Nellore Taluq and District.

To reduce the allotment of Rs. 4,19,50,800 for Welfare of Scheduled Tribes etc,, by Rs. 100/-

To express disagreement for the abnormal delay of the Government to provide house sites to the Harijans of Buchireddipalem village, Kovur Taluq and Nellore District

To reduce the allotment of Rs. 4,19,50,800 for Welfare of Scheduled Tribes etc., by Rs. 100/-

To urge on the Government to provide extention village site to the Harijans of Lebur village, Nellore Taluq and District.

To reduce the allotment of Rs. 4,19,50,800 for Welfare of Scheduled Tribes etc., by Rs. 100

To urge on the Government to provide house sites to the Harijans of Lingalapadu village, Kavali Taluq, Nellore Dist.

To reduce the allotment of Rs. 4,19,50,800 for Welfare of Scheduled Tribes etc., by Rs. 100

To urge on the Government to provide house sites to the Harijans of Bodagudipad Village, Kavali Taluq, Nellore Dist.

To reduce the allotment of Rs. 4,19,50,800 for Welfare of Scheduled Tribes etc.. by Rs. 100

For the failure of the Government to pay Midday meals bills to the Midday meals contractor of Social Welfare School at Manubulupad Village, Kavali Taluq, Nellore District since 1960.

To reduce the allotment of Rs. 4,19,50,800 for Welfare of Scheduled Tribes etc., by Rs. 100

For the abnormal delay of the Government to pay midday meals bills to the midday meals contractor of Social Welfare School at Bodagudipad Village, Kavali Taluq, Nellore District since the year 1960.

To reduce the allotment of Rs. 4,19,50,800 for Welfare of Scheduled Tribes etc., by Rs. 100

To urge on Government to lease out S. No. 395/2 to the Harijans of Pottupalem village, Nellore Taluq and District.

To reduce the allotment of Rs. 4,19,50,800 for Welfare of Scheduled Tribes etc., Rs. 100

To urge on the Government to provide house sites to the Harijans of Kothur h/o Indukurpet village, Nellore Taluq, and District.

To reduce the allotment of Rs. 4,19,50,800 for Welfare of Scheduled Tribes etc., by Rs. 100

To express disagreement for the abnormal delay of the Government to provide house sites to the Harijans of North Mopur village, Kovur Taluq, Nellore District.

To reduce the allotment of Rs. 4,19,50,800 for Welfare of Scheduled tribes etc., by Rs. 100

To urge on the Government to enhance the Boarding grant from Rs. 15/– to Rs. 20/– as prices of food grains are very high.

To reduce the allotment of Rs. 4,19,50,800 for Welfare of Scheduled Tribes etc., by Rs. 100

For the failure of the Government to provide house sites for the Harijans of Muthuku village, Nellore Taluq, Nellore District.

To reduce the allotment of Rs. 4,19,50,800 for Welfare of Scheduled tribes etc., by Rs. 100

To urge on Government to provide house sites to the Harijans of Naidupalem village Kouvr Taluq, Nellore District.

To reduce the allotment of Rs. 4,19,50,800 for Welfare of Scheduled Tribes etc. by Rs. 100

For the construction of a drinking water well for the Harijans of Dundigamu village, Kavali Taluq, Nellore District.

To reduce the allotment of Rs. 4,19,50,800 for Welfare of Scheduled Tribes etc,, by Rs. 100

For the abnormal delay of the Government to sanction scholarship to the Scheduled Castes, Scheduled Tribes and other Backward Classes in the State.

To reduce the allotment of Rs. 4,19,50,800 for Welfare of Scheduled Tribes etc., by Rs. 100

For the abnormal delay of the Government to provide house sites to the Harijans of Annareddipalem village, Kovur taluq, Nellore district.

To reduce the allotment of Rs. 4,19,50,800 for Welfare of Scheduled Tribes etc., by Rs. 100

For the abnormal delay of the Government to provide house sites to the Harijans of Podugupadu village, Kovur taluq, Nellore District.

To reduce the allotment of Rs. 4,19,50,800 for Welfare of Scheduled tribes etc., by Rs. 100

To express on Government to provide pathway to the pallikapulu, Kothurur h/o Kovur village and Taluq of Nellore District which are pending for since several years.

To reduce the allotment of Rs. 4,19,50,800 for Welfare of Scheduled Tribes etc., by Rs. 100

To urge on Government to provide pathway to the Harijans of Inamadugu village, Kovur taluq, Nellore District.

To reduce the allotment of Rs. 4,19,50,800 for Welfare of Scheduled Tribes etc., by Rs. 100

To urge on Government to provide pathway to the Harijans of Mudivanthi village, Kovur taluq, Nellore District.

To reduce the allotment of Rs. 4,19,50,800 for Welfare of Scheduled Tribes etc., by Rs. 100

To urge on Government to provide House sites to the Arundathipadu of Ponnuru village, Nellore taluq, and District.

To reduce the allotment of Rs. 4,19,50,800 for Welfare of Scheduled Tribes etc. by Rs. 100

To urge on Government to provide house sites to the Harijans of Kothuru h/o Kovur Taluq and Nellore District.

To reduce the allotment of Rs. 4,19,50,800 for Welfare of Scheduled Tribes etc. by Rs. 100

For the abnormal delay of the Government to provide house sites to the Harijans of Kusuma Harijanapalem of Nawabpet, near Naruku gate Nellore Taluq and District.

To reduce the allotment of Rs. 4,19,50,800 for Welfare of Scheduled Tribes etc., by Rs. 100

To urge on Government to provide House sites to the Arundathiyulu of Trurupupundla village, Rapur Taluq, Nellore District.

To reduce the allotment of Rs. 4,19,50,800 for Welfare of Scheduled Tribes etc by Rs. 100

To urge on Government to provide burial ground to the Arundathiyulus of Turupu Pundla village, Rapur Taluq, Nellore District.

To reduce the allotment of Rs. 4,19,50,800 for Welfare of Scheduled Tribes etc., by Rs. 100

To urge on the Government to provide house sites to the Harijans of Basavayapalam village, Kovur Taluq, Nellore District.

To reduce the allotment of Rs. 4,19,50,800 for Welfare of Scheduled Tribes etc., by Rs. 100

To urge on the Government to provide House sites to the Harijans of Maneguntapadu village, Kovur Taluk, NelloreDistrict.

To reduce the allotment of Rs. 4,19,50,800 for Welfare of Scheduled tribes etc., by Rs. 100

For the abnormal delay of the Government to provide house sites to the Pallikapulu of Pallipalam h/o Patur village, Kovur Taluq, Nellore District as it is pending for several years.

To reduce the allotment of Rs. 4,19,50,800 for Welfare of Scheduled Tribes etc., by Rs. 100

To urge on the Government to provide additiona house sites to the Harijans of Gangapatnam village, Nellore taluq and District.

To reduce the allotment of Rs. 4,19,50,800 for Welfare of Scheduled tribes etc., by Rs. 100

To urge on the Government to provide extention of house sites to the Harijans of Allipuram village, Nellore taluq and district.

To reduce the allotment of Rs. 4,19,50,800 for Welfare of Scheduled Tribes etc.. by Rs. 100

To urge on the Government to provide house sites to the Harijans of Marlapalli village, Sullurpet Taluq, Nellore District.

To reduce the allotment of Rs. 4,19,50,800 for Welfare of Scheduled tribes etc., by Rs. 100/-

To express disagreement for the abnormal delay of the Government to provide house sites to the Harijans of Purini village, Kovur taluq, Nellore District.

To reduce the allotment of Rs. 4,19,50,800 for Welfare of Scheduled tribes etc., by Rs. 100/-

To express disagreement over the abnormal delay of the Government to provide house sites to the Harijans of Varini village, Kovur Taluq, Nellore District.

To reduce the allotment of Rs. 4,19,50,800 for Welfare of Scheduled tribes etc., by Rs. 100/-

To urge on Government to provide house sites to the Harijans of Dagatepalem village, Sullurpet Taluq, Nellore Districts

To reduce the allotment of Rs. 4,19,50,800 for Welfare of Scheduled tribes etc., by Rs. 100/-

To urge on Government to provide house sites to the Harijans of Saipet village, Kavali Taluq, Nellore District.

To reduce the allotment of Rs. 4,19,50,800 for Welfare of Scheduled tribes etc., by Rs. 100/-

To urge on the Government to provide house sites to the Harijans of Ganugapenta Village, Kavali Taluq, Nellore District.

To reduce the allotment of Rs. 4,19,50,800 for Welfare of Scheduled tribes etc , by Rs. 100/-

For the failure of the Government to provide house sites to the Harijans of Sayanakhandriga h/o Brahmadevam Village, Nellore Taluq and District.

To reduce the allotment of Rs. 4,19,50,800 for Welfare of Scheduled tribes etc., by Rs. 100/-

To urge on the Government to provide burial ground poramboke to the Harijans of Pamulavasipalem Village, Nellore Taluq, and District.

To reduce the allotment of Rs. 4,19,50,800 for Welfare of Scheduled tribes etc., by Rs. 100/-

To urge on the Government to provide house sites to the Harijans of Balireddipalem village, Gudur Taluq Nellore District.

To reduce the allotment of Rs. 4,19,50,800 for Welfare of Scheduled tribes etc., by Rs. 100/-

To urge on the Government to provide house sites to the Harijans of Kalayakogollu village, Kovur Taluq, Nellore District.

To reduce the allotment of Rs 4,19,50,800 for Welfare of Scheduled Tribes etc., by Rs. 100/-

To urge on the Government to provide extention of house sites to the Harijans of Nidimusali village, Nellore taluq and District.

Mr. Speaker :—Cut motions moved.

Sri M. Lakshmanaswamy:—Sir, I beg to move:

To reduce the allotment of Rs. 4,19,50,800 for Welfare of Scheduled tribes, castes and other Backward Classes by Rs. 100/-

For not providing house sites to the following villages of the scheduled castes from Kankipadu constituency :—

(1) Penamakur (2) Chagantipadu (3) Goselay (4) Edpugallu (5) Punadipadu (6) Ganguru (7) Madduru (8) Penamaluru (9) Gudavalli.

Mr. Speaker :—Cut motion moved:

984. *Sri K. Venkatewara Rao* :—Sir I beg to move.

To reduce the allotment of Rs. 4,19,50,800 for Welfare of Scheduled Tribes, castes and other Backward Classes by Rs. 100/-

షెడ్యూలు, జాతులు, షెడ్యూలు కులములవారికి అదనపు సహాయము లేనందుకు

Mr. Speaker :—Cut motion moved:

987. *Sri Bh. Nagabhushan Rao* :—Sir, I beg to move:

To reduce the allotment of Rs. 4,19,50,800 for Welfare of Scheduled Tribes etc , by Rs. 100/-

For not having provided sufficient amount for the purchase of house sites and for the construction of houses in the city Municipality for scheduled castes.

Mr. Speaker :—Cut motion moved:

Sri Kudupudi Suryanarayana:—Sir, I beg to move:-

To reduce the allotment of Rs. 4,19,50,800 for Welfare of Scheduled Tribes etc., by Rs. 100/-

To criticise the indifferent and unhelpful attitude of the Government towards the amelioration of other Backward Classes.

Mr. Speaker :—Cut motion moved:

శ్రీ జి. రామారావు:—అధ్యక్షా, ఈ డిమాండుపై తక్కినవాటితో పోల్చి చూసినప్పుడు తక్కువ ఖర్చు జరుగుతున్నది. ఈడిమాండు ఒక సంతర్పణ రూపంలో, ప్రైవేటు మేనేజ్‌మెంటు హాస్టల్సును దుర్వినియోగం చేస్తున్నారు. హరిజనులకు దీనివలన ఏమీ ఉపయోగం కలుగడంలేదని మీద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను.15 ఏండ్లుగా హరిజనుల అభివృద్ధికి మనము చేసిన పనులను ఒకసారి గమనించండి. వారి అభివృద్ధ ఏమీజరగలేదు. కూలినాలి, పాకిపని అన్నిపనులు చేసుకుంటూ వారు కష్టంగా బ్రతుకుతున్నారు. ఆరుమాసాలకన్నా ఎక్కువగా వారికి పని దొరకడం లేదని ప్రభుత్వమే చెబుతున్నది. ధరల పెరుగుదలవల్ల ఏ వస్తువులు వారికి అందుబాటులోలేకుండా పోయాయి. ఆహారంలేక పస్తులుంటున్నారు. తినరానివి తిని ఆరోగ్యం పాడుచేసుకుంటున్నారు. వారి పేదరికాన్ని ఆసరగా తీసుకుని కొంతమంది వారికి exploit చేస్తున్నారు. ఇప్పుడు కలరా, కుళ్ళూచికం మొదట హరిజన పేటలలో వస్తున్నవి. ఎందుకు వస్తున్నవోకూడా తమకు తెలుసును.

ఈ వర్గానికితోడు యింకొకటి వుంది. వర్ణ వ్యవస్థ – అంటుదోషమువుంది. చిన్నచిన్నకొట్లు పెట్టుకొని వ్యాపారం చేసుకుని అందరితోపాటు నాలుగు డబ్బులు సంపాదించుకుందామనే వుద్దేశం వున్నప్పటికీ సమాజంలో బాహాటంగా వ్యాపారం చేసుకొని జీవించటానికి వీలులేని పరిస్థితివుంది. అందువల్లకూడ హరిజనులు ఆర్థిక పరిస్థితి పెంచుకోలేక పోతున్నారు. రాజకీయాలలో కమ్యూనల్ టింజ్ వున్నట్లు గనే అడ్మినిస్ట్రేషనులోకూడ వుంది. దాని రిఫ్లెక్షన్ మొత్తం హరిజనులమీద ప్రభావం గా వున్నట్లు మనకు తెలుసు. ఈ పరిస్థితి తొలగించడానికి 17 ఏండ్ల పరిపాలన – ప్లానింగు తరువాత, ఎంత డబ్బు ఖర్చుచేసినా ఏమీ జరగలేదంటే యీ పద్ధతులను పరిశీలించవలసివుంది. దానికి ఇది మార్గం కాదని, వేరొక మార్గం ఆలోచించవలసిన అవసరంవుందని కూడ మనవి చేస్తున్నాను. ఆఫ్రికాలో మాల చట్టం వుంది. హిందూ ల్‌ను దగ్గరకు రానీయడంలేదు అని పెద్ద విమర్శలు మనదేశంలో చేస్తున్నాము. బొంబాయి, కలకత్తా వంటి చోట్లలో బేదింగ్ బూత్‌లలోకి హిందువులను యూరపి యన్ను రానీయడంలేదు, ప్రత్యేకించారు కాబట్టి అదిహీనమైనది అని పెద్ద యాజిటేషన్

తెచ్చి, కేకలు వేస్తున్నాము. 20వ శతాబ్దంలో ఇండియాలో కొందరిని చెరువుగట్లకు కూడ రానీయని ఘటనలు వున్నాయి. నూతిలో నీరు త్రాగనివ్వకపోయినా – చెరువు గట్లమీదకు కూడ వెళ్ళడానికి అవకాశంలేదు. ఆటువంటప్పుడు ఇతర దేశాలను విమర్శ చేయడానికి మనకు అర్హత వుందాలేదా, సిగ్గుపడాలాలేదా అనేదికూడ యీనాడు చూచుకోవాలి. ఈ బడ్జటుద్వారా సంతర్పణ చేసే పద్ధతిలో డబ్బుయిచ్చినతరువాత అది తింటున్న వారికి పోతోంది, ఎంతమంది తింటున్నారో తెలియడంలేదు. కాబట్టి, దీనికి ఒక కొత్తమార్గం అనుసరించాలని నేను సూచనలుకూడ యిస్తున్నాను. ఇప్పుడు ప్రణాళికవుంది. దీనివలన ధనవంతులు మరింత ధనవంతులు అవుతున్నారని, పేదవారు నిరుపేదలవుతున్నారని, వచ్చే ఫలితాలు కొద్దిమందే అనుభవిస్తున్నారని, ఒక కాపిటలిస్ట్‌క్, మానాపలిస్ట్ సిస్టం డెవలప్ కావడానికే ఇది ఉపయోగపడుతోందని ఆర్థిక శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ప్రణాళికలో మానాపలిస్టిక్ సిస్టము, కాపిటలిస్టు సిస్టము వున్న తరువాత తిండితిప్పలులేక శ్రమతో జీవించే వ్యవసాయ కూలీల ఆర్థిక పరిస్థితి ఏవిధంగా బాగుపడుతుందో ప్రభుత్వం ఆలోచించవలసి వున్నది. ఈ ప్రణాళికల నడక చూస్తున్నాము. ఇది వ్యవసాయ కార్మికులను యింకా నిరుపేదలుగాచేసి, ఆర్థికంగా, సాంఘికంగా బాధలుపడుతున్న హరిజనులకు బాధలు యింకా ఎక్కువచేసే ప్రమాదానికి దారితీస్తోందని ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. ప్రభుత్వ స్టాటిస్టిక్స్ తీసుకొని నేను కొన్ని గ్రామాల పరిస్థితి విచారించిన తరువాత ఒక కంక్లూజనుకు వచ్చాను. అది మనవి చేస్తాను. గుడివాడ తాలూకాలో ఒక గ్రామంవుంది. ఆ ప్రక్కన ఒక హరిజనవాడవుంది. దానిచుట్టూ ఒక ఆసామికి 150 ఎకరాల పొలం వుంది. ఆయన గ్రామ పంచాయితీబోర్డుకు కో-ఆపరేటివ్ సొసైటీకి ప్రసిడెంటు. రైతులకు తేలికపద్ధతుల మీద తీర్చడానికి అప్పులు యిస్తున్నారు అనుకుంటున్నాము. కార్తీకమాసం వచ్చింది. 200 హరిజన కుటుంబాలు పనులులేక, తిండిలేక బాధపడుతున్నారు. అప్పుడు ఆ ఆసామి ప్రభుత్వందగ్గర తీసుకున్న అప్పు – నవంబరు నెలలో 7 1/2 ఆణాలవడ్డీకి తీసుకొన్న అప్పు వారికి 500 రూపాయల అప్పు యిచ్చాడు. వాకు వడ్డీ ఆక్కరలేదు, జనవరిలో 500 రూపాయలు మాత్రమే చెల్లించు మన్నాడు. కాని ఒక కండిషను పెట్టాడు. ఒకే ఒక రోజున 150 ఎకరాలు ఉచితంగా కోయండి తరువాత జూన్ నెలలో ఒకరోజున ఉచితంగా ఊడ్చండి అన్నాడు. ఆ 500 రు.లు వారు రెండు నెలల్లో తీర్చారు. కాని వారు చేసిన పనికి రోజుకు కనీసం ఒక రూపాయి కూలివేసినా 304 రు. లు అయింది. అంటే ఆయన 500 రు. ల మీద ఆదనంగా, వడ్డీ పేరుతోకాకపోయినా, 304 రు. లు తీసుకున్నట్లు లెక్క తేలింది. ఇది పేదలను పైకి లేవడానికి ఉపయోగ

పడుతుందా లేక యింకా దరిద్రులుగా చేయడానికి ఉపయోగపడుతుందా ? ప్లానింగు ప్రకారం రైతులకు అప్పులివ్వడంవల్ల వచ్చిన ప్రమాదం యిది. ఇంకొక వూరిలో యింకొక ఆసామీకి 50 ఎకరాల పొలంవుంది. కార్తీక మాసంలోనే — అక్టోబరు నెలలో 45 ఎకరాలకు ఎకరానికి 12 రు.ల చొప్పున యిస్తాను; కోతకట్టేత పనులు చేసిపెట్ట మన్నాడు. ఎకరానికి 12 రు. ల సాలు వడ్డీ రూపంలో యిచ్చాడు. 45 ఎకరాలకు 450 రు. లు అయింది. ఆ సొమ్ము హరిజన కుటుంబాలకు యిచ్చాడు. గుడివాడ తాలూకాలో కోత, కట్టేత చేయాలంటే ఎకరానికి 20–25 రు లు అవుతుంది. నేను 22 రు. ల చొప్పున లెక్క–కట్టితే కూడ 1056 రు.లు అయింది. నవంబరులో కోతకోసి, ఒక్క–నెలలో తీర్చారు. న్యాయంగా ఆయన కూలిచ్చి చేయించుకుంటే 1056 రు. లు అయ్యేది. 540 రు.ల మీద ఒక్క– నెలలో 516 రు. లు వడ్డీ కాజేశాడని దీనివల్ల తెలుస్తోంది. ఈ డబ్బు ఆయన కో-ఆపరేటివ్ సొసైటీలో ఏడున్నర అణాల వడ్డీకి తీసుకున్నారు. ఇది కూడ ప్లానింగులో ఒక భాగమే. భూస్వాములు, పెత్తందారులు యీ వ్యవసాయ కార్మికులను, హరిజనులను యింకా దరిద్రులుగా, బానిసలుగా చేయడానికి యీప్లానింగు ఉపయోగపడుతోంది, ఇది ప్రమాదంగా వుందని మీదృష్టికి తెస్తున్నాను. కో-ఆపరేటివ్ సొసైటీలు పెట్టి భూస్వాముల నుంచి తీసుకోవద్దు, ప్రభుత్వం తక్కువ వడ్డీలకు యిస్తుంది, తీసుకోండి అని ఆ పేదప్రజలకు చెప్పవలసివుంది. అట్లాకాక. ప్లానింగు పేరుతో మనుషులను పీక్కుతినే పులుల కోరలకు ప్రభుత్వం పదును పెట్టి, యింకా నమలండి, యింకా మింగండి అనే పద్ధతిలో యీ ప్రమాదం జరుగుతోందని మరోసారి మనవి చేస్తున్నాను అగ్రికల్చరల్ డెట్ రిలీఫ్ ఆక్టువుంది. పొలం వున్నవారికి మాత్రం అప్పుతీసుకుంటే వడ్డీ ఏడణాల నాలుగు పైసలని కోర్టు నిర్ణయించింది. వ్యవసాయ దారుని దగ్గర కూలి పొలంలేనివాడై, వ్యవసాయం చేస్తూ రైతు దగ్గర అప్పుతీసుకుంటే అతనికి ఆ ఆక్టు వర్తించదు. రూపాయి వడ్డీ యిచ్చుకోవలసిన అవసరంవుంది. ఈ నాటివరకు వ్యవసాయ కూలీలకు కూడా – అందరికీ వర్తించే పద్ధతిలో అందులో మార్పు తేలేదు. ఈ ప్లానింగ్ హరిజనులకు చాలా ప్రమాదకరమైన పరిస్థితి తెస్తున్నదని మనవి చేస్తున్నాను. ఈ ప్లానింగ్ బీదలకు వర్తించేటట్లు చేయాలి. నేను చేసే ప్రతిసూచన ఏమిటంటే హరిజనులను మానవులుగా చూడాలంటే life లో security ఏర్పడాలి. డబ్బు ఇస్తున్నాము, సంతర్పణలాగ ఉద్యోగాలు ఇస్తున్నామంటే కాదు. ఉద్యోగాలు లేనపుడు చదువుకోడానికి కూడా నిరుత్సాహం ఏర్పడుతుంది. నేనూ ఒక మనిషినే, అప్పు తీసుకోవడానికి కాళ్ళా వ్రేళ్ళా పడవలసిన అవసరంలేదు. ధైర్యంగా నిలబడతాను అనే సెక్యూరిటీ కావాలి. నేను ఒక సూచనచేయదలచుకున్నాను. వారందరు వ్యవసాయ

ములో ఆధారపడిన జనం, వ్యవసాయం, కూలి తప్ప వారికి మరొక దారిలేదు, మరొక వ్యాపారంలేదు. ఎవరు సహాయం చేసుకోగలరో వానికే ప్లానింగ్‌లో సహాయం దొరుకుతుంది. గేదెలనో దున్న పోతులనో కొనుక్కోవాలంటే సగం డబ్బు తెచ్చుకో, సగం ఇస్తాము; నుయ్యిత్రవ్వాలంటే సగం తెచ్చుకో సగం ఇస్తాము – ఈ విధముగా ప్లానింగ్ ఉన్నపుడు చిన్నచిన్న పెట్టుబడులతో వ్యాపారం చేసుకోవాలంటే వారి జనులకు దారిలేదు. అది మార్గం కానేకాదు. వారికి భూవసతి కల్పించడం ద్వారానే ఈ రకమైన సెక్యూరిటీ కలిగించడానికి మార్గమని మనవి చేస్తున్నాను. భూ వసతి కలిగించడం ఎట్లా ? ప్రభుత్వానికి అనేక సందర్భాలలో మేను చెబుతున్నాము. బంజరు భూములు చాలా ఉన్నాయి. ఇందుకు అనేక ఆటంకాలు. 17 సంవత్సరాలుగా పరిపాలన చేస్తున్నారు. ఈ భూముల లెక్కలు డొక్కలు అన్నీ కరణాల దగ్గరే ఉన్నాయి. గ్రామంలోని సర్వే రిజిష్టరులో ఏ భూమి ఎక్కడఉందో కూడా ఉంటుంది. 17 సంవత్సరాలు పరిపాలన చేసిన తరువాత ఈభూమిని ఇవ్వాలని ఫలానా చోట ఉన్నదని ఉద్యోగులు అనడానికి వీలున్నా అనేక ఆటంకాలు createచేశారు; చివరకు ఇవ్వని పరిస్థితి create చేసారంటే దానివల్ల ప్రయోజనం ఏమిటి? ఉత్పత్తి పడిపోయింది, వ్యవసాయంపై జీవిస్తున్న వ్యవసాయ కార్మికులు, హరిజనులు ఎంతో ఇబ్బంది పడుతున్నారు. వెంటనే ఎందుకు పరిష్కారం చేయరు ? దానిని పరిష్కారం చేస్తే హరిజనులకు భూ వసతి కలిగి ఒక సెక్యూరిటీ ఏర్పడుతుందనే ధైర్యముంది. దాని ద్వారా వారి ఆర్థిక పరిస్థితికూడా బాగుపడుతుంది. Cultirable waste land 44 లక్షల ఎకరాలు భూమి ఉన్నదని గవర్నమెంటు లెక్కలలో ఉంది. Permanent pastures and other grazing lands 31 లక్షల ఎకరాలు ఉన్నది. Corent fallows క్రింద 55 లక్షల ఎకరాలు, fallow landsక్రింద 24 లక్షల ఎకరాలున్నది. ఈ నాలుగు రకాలు కలుపుకుంటే ఒకటిన్నర కోట్ల ఎకరాలు అవుతుంది. ఆక్కడక్కడ క్రొత్తగా ప్రాజెక్టులు కడుతున్నారు. వాటిద్వారా grazing lands లో కాని current fallow lands లో కాని fallow lands లో కాని అనేక భూములు సాగులోనికి రావడానికి అవకాశం ఉంది. వీటన్నింటిపై నిర్ణయం తీసుకోవాలని చెబుతున్నాను ఇక forest lands ఉన్నాయి, అరణ్యాలు కాని చిట్టడవులున్నాయి. మంత్రిగారికి తెలుసును, నూజీవీడు తాలూకాలోని అడవులు ఎటువంటి అడవులో, ఎట్లా పనికి వస్తున్నాయో, ఎవరైనా మేకలు తోలుకు వెడితే ఏ విధంగా హింసిస్తున్నారో, అవి సాగుకు పనికివస్తున్నాయో లేక అరణ్యాలు పెంచడానికి పనికి వస్తున్నాయో మంత్రిగారికి తెలుసు వాటన్నింటిలో ఆహారం పండించడానికి ఎందుకు నిర్ణయించకూడదు ? ఆ విధంగా అరణ్యం భూములు

146 లక్షలు ఎకరాలున్న తరువాత కనీసం పది లక్షల ఎకరాలైనా ఆఫాగెస్టు భూములలో నుంచి తీసుకోడానికి వీలుంటుంది. కృష్ణాకు కాని గోదావరికికాని ఆనకట్టలు కట్టకపూర్వం బ్రిటిషు ప్రభుత్వం కొన్ని నిర్ణయాలు చేశారు. వర్షాలువల్లనే సాగు కావాలి కాబట్టి చెరువు అధికంగా తీసుకున్నారు, రోడ్డు రవాణాలులేవు కాబట్టి కొన్ని డొంకలు అదనంగా పెట్టుకున్నారు. గడ్డి పెంచడానికి దారిలేదు. కాబట్టి ప్రత్యేకంగా pasture lands అదనంగా పెట్టుకున్నారు. ఈ నాడు పరిస్థితులు మారాయి, ఆనకట్టలు వచ్చిన తరువాత క్రొత్తగా కాలువలు ఏర్పాడ్డాయి, రోడ్లు, రైళ్ళు అనేక సౌకర్యాలు ఏర్పాడ్డాయి, ఏర్పడిన తరువాత డొంకలు, పుంతలు అవసరం లేకుండా, అపుడు ఏ purpose కు నిర్ణయం చేశారో అందుకుకాకుండా, పోరంబోకు భూములకు అనేక తరాలనుంచి 30, 40 సంవత్సరాలుగా సాగుచేస్తున్నారు. చాలా గ్రామాలలో వాటిని సాగుచేసుకుని బస్తా, రెండు బస్తాలు, కొన్నిచోట్ల కష్టపడి 20 బస్తాలుకూడా పండించి దానిపైనే ఆధారపడి బ్రతుకుతున్నారు. అవి పోరంబోకులు కాబట్టి పంచాయితీలకు అవసరం కాబట్టి అవసరం లేకపోయినా కూలీలు అక్కడ పండించుకుంటున్నారు కాబట్టి వారు తిరిగే మనమాట వినరు, అందువల్ల లేకుండా చేయాలనే దురుద్దేశంతో పోరంబోకులకు పెనాల్టీలు వేయడం, eviction చేయించడం ప్రభుత్వం జరిపిస్తున్నది. భూస్వాములు లాగడంనుంచి సాగుచేస్తూ possession లో పెట్టుకుని తమ పొలాలలో కలుపుకున్న పోరంబోకులను బైటపెట్టినట్లయితే దానిద్వారా రెండు లక్షల ఎకరాలు పైగా వస్తుంది. వాటిని హరిజనులకు పెనాల్టీలు వేయకుండా సాగుకు ఇచ్చినట్లయితే వారి ఆర్థిక పరిస్థితులను బాగుచేయడానికి వీలుంటుంది ఇక temple lands ఉన్నాయి. అవి కూడా రెండు లక్షల ఎకరాలుంటాయి. వాటివి ఎంతమంది భూస్వాములు తేలికగా వేలాలు వేయించుకుని అనుభవిస్తున్నారో దీనం చూస్తున్నాము. చెనన్సీ యాక్టుఉన్నది కాబట్టి ప్రభుత్వం స్వాధీనంలో ఉన్నవి దేవుడి భూములు హరిజనులకే ప్రత్యేకంగా కవులుకు ఇవ్వాలని చట్టం పరిష్కరించినట్లయితే దాని ద్వారా కొంత హరిజనులను బాగుచేయడానికి అవకాశముంటుంది. ఇక లంకభూములు కూడా ఉన్నాయి, హరిజనులను దుర్భర దారిద్ర్యంనుంచి తప్పించాలంటే భూములు ఇవ్వడం ద్వారానే బాగుచేయాలి తప్ప మరొక మార్గం లేదు. అంతేకాని అప్పులు ఇస్తాము. విద్యాబుద్ధులుచెప్పిస్తాము. కాలనీలు కట్టిస్తాము. హాస్టల్సు పెడతారని అంటే మసిపూసి మారేడుకాయ చేయడంతప్ప మరొకటికాదు. వారినిఇంకా బానిసలు చేసే పద్ధతి వద్దని వారికి భూవసతి ఖచ్చితంగా కలిగించాలని మనవి చేస్తున్నాను సబ్జెక్ట్ కమిటీలు యిస్తున్నారు. ఇందులో ఎంత అభ్రద్ధ కనపరుస్తుందోమాస్తున్నాము. హరిజనులుకాని, గిరిజనులుకాని కాలేజీలో చేరాలన్నా

హైస్కూల్సులో చేరాలన్నా స్పెషల్ ఫీజ్ వెంటనే కట్టుకోవాలి. హాస్టలుకు డిపాజిట్లు కట్టుకోవాలి. అప్పుడే పుస్తకాలు బట్టలుకూడ కొనుక్కోవాలి. రెండు మూడు వందలు ఆమాంతంగా తెచ్చుకుని, కాలేజిలో చేరడానికి తాహతులేని పరిస్థితి అక్కడ ఉన్నది. Initial deposit కూడ తెచ్చుకోలేని అనేకమంది చదువు మాని వేసిన ఘటన లున్నాయి. స్కాలర్ షిప్పులు మార్చి చివరకు ఇస్తారు. సంవత్సరమంతా అవస్థపడి worry అయిపోయిన తరువాత, అసలు వస్తుందో రాదో తెలియని స్థితిలో మార్చి ఆఖరునకు ఇచ్చినందువల్ల ప్రయోజనం ఏమిటి ? చదువుకోడానికి ఉపయోగ పడిందా మీరు ఇచ్చే డబ్బు ? Peacefulగా డెవలప్ కావడానికి ఉపయోగ పడిందా ? Worry చేయడానికి తప్పడానికి మాత్రం ఉపయోగ పడింది. ఇచ్చేది ఏదైనా మొదటనే ఇవ్వండి. స్కూలులో చేరగానే ఆ గ్యారంటీ ఇవ్వండి. Ad hoc advanceగా కొంత amount కాలేజిలకు ఇవ్వండి. ఎట్లాగూ ఖర్చు చేస్తున్నారు కాబట్టి ప్రతి కాలేజికి స్టూడెంట్సును లెక్కపెట్టి అయిదారు వేలు ఇస్తే hostel facilities ముందు ఏర్పడతాయి. హాస్టలులో డబ్బు కట్టుకోడానికి చాలా ఇబ్బందులు పడుతున్నారు. ప్రయివేటుగా కుర్రవాళ్ళ చేతనే హాస్టల్సు maintain అవుతాయని మేము గ్యారంటీ ఇవ్వను, డబ్బు కట్టుకోవాలని కాలేజివాళ్ళు చెబుతున్నారు. కాలేజిలకు డబ్బు అడ్వాన్సుగా ఇస్తే ఖచ్చితంగా కుర్రవాళ్ళను చేర్చుకోవడానికి మార్చివరకు కొంత ఆలస్యం జరిగినా కొంతకాలం maintain చేయడానికి వీలుంటుంది. హాస్టలులో ఉండి చదువుకో అనే గ్యారంటీ కాలేజీలు ఇవ్వగలుగుతాయి. ఈ చిన్న facility ఎందుకు create చేయలేక పోతున్నారు. ఈ విధంగా ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. ఇండ్లస్థలాలు, land acquisition విషయం పెద్ద గందరగోళం. ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా సరియైన చర్య తీసుకోవడం లేదు. Land acquisition తహసిల్దారులకు డివ్యూటీ కలెక్టర్లకు అప్పగించారు. లోగడ Social Welfare Officer awarding officerగా ఉండేవాడు. ఎట్లాగో అవస్థపడితే పది సంవత్సరాలకైనా సంపాదించుకునే అవకాశం ఉండేది. Land acquisition తహసిల్దారులకు డివ్యూటీ తహసిల్దారులకు అప్పగించినతరువాత, తాలూకా ఆఫీసులో అసలు కాగితాలు నడుస్తున్నాయా, నడువవా, ఏమి అవుతాయనే పరిస్థితిలో ఈ filesకూడా అక్కడే ఇస్తే వారు అనుభవించే burdenకు additional burden చేయడం తప్ప ఏమీ ప్రయోజనం ఉండదు. అక్కడ ఏమైనా కాగితాలు నడుస్తున్నాయా లేదా అనేది ఆలోచించాలని కోరుతున్నాను. ఇవ్వాళ అనేక సందర్భాలలో నేను చూస్తున్నాను. మా కృష్ణాజిల్లాలో 200 సంవత్సరాళ్ళనుంచి ఇండ్లస్థలాలు రాని ఘటనలున్నాయి. ఇరవై సంవత్సరాలు

ఆర్జీలు పెట్టుకుని అనేకసార్లు ఆఫీసర్లు తిరిగి enquiry చేసి పది, ఇరవై, ముప్పయి కాజేసి స్థలం యివ్వని ఘటనలు చాలా ఉన్నాయి. అందువల్ల ఈ acquisition పూర్తిగా పాడు చేశారు రాజ్యాంగ చట్టరీత్యా, ఇండ్లస్థల వసతులు కలిగించడానికి ప్రత్యేక ఆఫీసరును నియమించవలసి ఉంది. దానిని అమలు జరపడానికి హైపవరు కమిటీ చెప్పినట్లు క్రొత్త రివెన్యూ ఇనస్పెక్టరును వేస్తాం అంటున్నారు. వెల్ఫేరు ఆఫీసరును ప్రతి జిల్లాలో ఉంచి land acquisition మాత్రం ప్రత్యేకంగా అతడే చేసుకుని అవార్డు పాసుచేయడం దగ్గరనుంచి funds అతని చేతిలో పెట్టి formal గా మొట్టమొదట జరిగే initial enquiry No. 4 Enquiry, Award Enquiry: D. A., D. D. పంపించే అప్పుడు రెండూ ఒకేసారి పంపించడానికి బ్లాకు రివిన్యూ ఇనస్పెక్టరు B. D. O. ద్వారా పంపించే ఏర్పాటు చేస్తే ఏదయినా కొంత జరుగుతుందనుకోవచ్చు. అదేకాకుండా 'మీరే acquire చేయాలి, మీరే ఇవ్వాలి' అని తహసిల్దారుకి అప్పచెబితేమాత్రం ఒక్క ఇండ్లస్థలంకూడా ఏ గ్రామానికీ రాదు. వచ్చినా 50-60 సంవత్సరాల తరువాత చచ్చిన తరువాత వస్తుందని మనవి చేస్తున్నాను. కృష్ణాజిల్లాలో కొన్ని ఉన్నాయి. బెజవాడ, తాలూకాలలో కంచేరు, గుడివాడ తాలూకాలో విన్నకోట, సిరిచింతల, గన్నవరం తాలూకాలలో కృష్ణాపురం. బందరు తాలూకాలలో నందిగామ యిట్లాంటి గ్రామాలున్నాయి. ఆ గ్రామాలలో landను acquire చేశారు. Awardను పాసు చేశారు. డబ్బుకూడ కొంతమంది రైతులకు యిచ్చారు. రైతులు తీసుకోకపోతే సివిలు కోర్టులో డిపాజిట్టు చేశారు. నోటీసు యిచ్చారు. మీకు ఏమయినా ఆక్షేపణం ఆరు వారాలలో అపీలు చేసుకోండి. డబ్బు ఎక్కువ కావాలంటే అని చెప్పారు. అయితే యీ సందర్భంలో డబ్బు ఎక్కువ కావాలా లేదా అనే సమస్య చేలాలి. ఒకవేయి ఎక్కువ కావచ్చు. దానికి సివిలు కోర్టులో దావా వేసుకుంటే భూమిని hand over చేసుకోవడం లేదు. ఎందుకు risk తీసుకోవాలి. తరువాత బడ్జెటులో యిస్తామో ఇవ్వలేమో ఎందువల్ల తీసుకోవాలని ఊరుకుంటున్నారు. డబ్బు తీసుకోనప్పుడు సివిలు కోర్టులో డబ్బుకట్టి భూమి మాత్రం స్వాధీనం చేసుకోలేదు. ఆ సంవత్సరం మరల పండించుకుంటున్నాడు. కోర్టులో దావా రెండు సంవత్సరాలో మూడు సంవత్సరాలో ఎంతకాలం పడుతుందో ఎవరికీ తెలియదు. ఆ మూడు సంవత్సరాలు పండించుకొని అనుభవించుకున్నారు. డబ్బు సివిలు కోర్టులో వడ్డీ వడ్డీ లేకుండా చచ్చిపడిఉంది. బడ్జెటులో గ్రాంటు ఖర్చయినట్లు చూపుతారు. ఇదేమి మోసం ? హరిజనులకు ఇండ్ల స్థలాలకోసం బడ్జెటులో ఇంత ఖర్చు. అక్కడ చూస్తే హరిజనులకు ఇండ్ల స్థలాలు యివ్వబడలేదు. డిపాజిట్టు చేసిన డబ్బు వడ్డీ

సడ్డీ లేకుండా అక్కడ పడి ఉంది. చంట అనుభవిస్తున్నారు. కాంపెన్సేషను కోర్టులో డిపాజిట్టు చేసిన రోజునే భూమిని స్వాధీనం చేసుకుంటే act allow చేయుదా ? ఖచ్చితంగా allow చేస్తుంది. వెంటనే స్వాధీనం చేసుకుని distribute చేయండి. కోర్టులో compensation increase అయితే బడ్జెటులో తరువాత తీసుకొనడానికి అవకాశం ఉంది. ఆ విధముగా చేస్తే యిచ్చేది త్వరగా అందుతుందని మనవి చేస్తున్నాను. Legal assistance అన్నారు. హరిజనులు cassesలో ఆర్థికంగా చిక్కులు పడుతున్నారు. Legal assistance యివ్వాలని కొంత ఏర్పాటు చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో 1957-58 సంవత్సరంలో మూడువేల రూపాయలు legal assistanceకి provide చేశారు. అది ఖర్చు చేయలేదు. 1958-59లో 8,500 వేసినా అది ఖర్చు చేయలేదు, 1959-60లో 7,500 అదీ ఖర్చు కాలేదు. మొత్తం ప్లాను పీరియడులో 24,000 అన్నారు. అది ఎంత వరకు ఖర్చయినదో మనకు తెలియదు. అప్లికేషనులు పెట్టినవి చాలా ఉన్నవి. దానికి రూలు రైము లేకుండా ఉంది. కృష్ణాజిల్లా కలెక్టరుకి అర్జీలు పెట్టుకున్నారు. మంత్రి గారికి అర్జీలు పంపుకున్నారు. బీళ్ళపాడు అగ్రహారీకుడు హరిజనుల భూములను లాగడ సినిలు కోర్టుద్వారా పోయి సుప్రీము కోర్టుద్వారా వారు సొంతంగా అనాదిగా అనుభవిస్తున్నవారిమీద దావాలు వేసి 60–70 హరిజన కుటుంబాల backward classes కుటుంబాల భూములు పోగొట్టి అగ్రహార మంతా సొంతభూములని నిర్ణయం చేయించుకున్నారు. వీరు అపీలుకు వెళ్ళడంలో చాలా ఖర్చులయి, పొలాలు పోగొట్టుకుని అప్పులపాలై దారిద్ర్యం అనుభవిస్తున్న పరిస్థితులలో ముగ్గురు హరిజనులు 'మాకు లీగల్ ఆసిస్టెన్సు యివ్వండి చిన్న కేసులు పెండింగులో ఉన్నాయి' అంటే కలెక్టరు యిచ్చిన జవాబు ఇది.

It is hereby informed that his request for grant of legal aid is rejected as he did not approach the Collector, Krishna seeking legal aid in the first instance before the commencement of the case.

అంటే కేసు పెట్టకముందు "అయ్యానామీద కేసు పడుతుంది. అంత డబ్బు అవుతుంది" అవన్నీ చెప్పుకుంటే జిల్లా కలెక్టరు ఆలోచిస్తారుట. లేకపోతే ఆలోచించరట. ఈ విధముగా legal assistance ఎట్లా వస్తుందో అర్థం కాలేదు. కేసు జరగాలి. ఎంత అవుతుందో చెప్పుకోడానికి కేసు అయితేగాని తెలియదు. బీళ్ళపాడు గ్రామంలో మూడు కేసులు reject చేశారు. Legal assistance యివ్వాలని

పెట్టిన తరువాత ఎట్లా సాధ్యమవుతుందని ప్రత్యేకశ్రద్ధ తీసుకొని rules and regulations frame చేసి తప్పకుండా ఆలోచన చేయాలని ఈ సందర్భంలో మనవి చేస్తున్నాను. మ్యూనిసిపల్ వర్కర్సు ఉన్నారు. వారి దారిద్ర్యం అందరికీ తెలుసు. రాజ్యాంగ చట్టంలో వారికి వసతులు ఏర్పాటుచేయాలని ఉంది, వారిజీవనం చాల అశుభ్రంగా వుంది. చేసేపని హీనంగా ఉన్నది. వారిపనికి కొన్ని ఏర్పాట్లు చేయాలని నెత్తిన మోయకుండా చేయాలని central aid యిస్తామని సెంట్రల్ గవర్నమెంటు రిపోర్టులోకూడా ఉంది. ఇంత amount యిస్తున్నామని ఉంది. అయితే వారి రిపోర్టులో 3-4 పేజీలలో ఈ విధముగా వ్రాశారు.

The report of the Commissioner for Scheduled Castes and Scheduled Tribes :

It is unfortunate that two important States, Andhra Pradesh and Bihar, did not participate in this programme at all.

During the second plan period వారు యిస్తామన్న aid నెత్తిమీద మోయవద్దు, చేతులతో ఎత్తవద్దు, కొన్ని ఏర్పాట్లు చేస్తాం, కావలసిన aid యిస్తామంటే ఆంధ్రరాష్ట్రంమాత్రం పాకీపనిచేసే జనానికి సంబంధించినంతవరకు చూడలేదు అంటే చాలా సిగ్గుపడవలసిన విషయం అని మనవి చేస్తున్నాము. హరిజనఉద్యోగుల విషయం ఆలోచిస్తే ఎంత అన్యాయం జరుగుతూ ఉన్నదో పోయిన సంవత్సరం చెప్పాము. ఈ సంవత్సరం కూడా చెబుతున్నాము. హరిజనులకు కావలసిన రెసర్వేషన్లేసు తీసివేసి త్వరలో ఉద్యోగాలు రాబోవునికి అవశ్యం ఉన్నతరువాతే తొమ్మిదవ షెడ్యూలేసు పెట్టి అన్యాయం చేశారని last year చెప్పాము. అయితే ఆంధ్రప్రదేశ్ లెజిస్లేటివు.అసెంబ్లీనుంచి Question 931కి వారు ఇచ్చిన ఆన్సరు 3-8-62 తేదీన ఆన్సరునుబట్టి statistics మనవి చేస్తున్నాను. ఏ విధముగా అశ్రద్ధ చేస్తున్నారు. ఉద్యోగుల విషయాలలో చూడండి. Group II Science B. A , standard దానికి 1960-61లో కొన్ని రిజర్వేషను చేశారు. 163 రిజర్వుచేస్తే మొత్తం సర్వీసెస్ క్రింద Assistant Commercial Tax Officers, Co-operative Sub Registrars, School Inspectors, Assistant Inspector of Labour అట్లాంటి వన్నికూడా. Upper Division Clerks ఉద్యోగాలు కలుపుకొని 163 రిజర్వేషను చేస్తే 44 మాత్రమే యిచ్చారు. మిగతా వాటికి హరిజనులు లేరా ? అర్జీలు లేవా ? 163 మందిలో 44 మందేనా qualify అయినారు ? వారికి యివ్వడానికి యిష్టంలేక యీ మాదిరిగా చేశారని మాత్రం ఈ

సందర్భంలో ప్రభుత్వంమీద చెబుతున్నాను. కో-ఆపరేటివ్ సీనియర్ ఇన్‌స్పెక్టర్స్, జూనియర్ ఇన్‌స్పెక్టర్స్ 85 reserve చేస్తే 21 మందికి మాత్రమే ఇచ్చారు. ఇతర గుమాస్తా ఉద్యోగాలు ఎంత తక్కువగా ఇస్తున్నారో; వారికిఇవ్వవలసిన placeకూడ ఎలా మార్చారో చూడవలసినదని మనవి చేస్తున్నాను. మొత్తముమీద హరిజన welfare విషయంలో చాల అశ్రద్ధ, అన్యాయముచేస్తున్నారని చెబుతూ. హరిజనులకు భూవసతి కల్పించడముద్వారానే వారిని బాగుచేయగలరని మనవి చేస్తూ విరమిస్తున్నాను.

శ్రీ పి. గున్నయ్య :— అధ్యక్షా, సాంఘిక సంక్షేమ పద్దుక్రింద రు. 4,19,50,800/-లు 1964-65 బడ్జెటులో కేటాయించి, షెడ్యూలు కులాలు, షెడ్యూలు జాతులకు ఖర్చుపెట్టడానికి ప్రభుత్వము తలపెట్టినందుకు ప్రభుత్వానికి హృదయ పూర్వకముగా అభివందనములు చెబుతున్నాను. గత సంవత్సరముకంటె ఈ సంవత్సరము కొన్ని లక్షలు హెచ్చుచేశారు. అందుకుగాను మరల ధన్యవాదాలు సమర్పిస్తున్నాను ఈ బడ్జెటు పుస్తకం అంతా తెలుగులో వుంది. నిన్ననే ఒక పుస్తకము తీసుకొని ప్రతి విషయము చదువుకొన్నాను. ఈ సంవత్సరము బడ్జెటు చాల గొప్పగా వుంది. చంద్రమండలములో విహారంచేసి హైదరాబాదు వచ్చి వారిచ్చిన ఉపన్యాసములా వుంది. అధ్యక్షా ఇది చూస్తే అందుకు నేను సంతోషిస్తున్నాను "16 సంవత్సరాలు హరిజనులకు కావలసిన సదుపాయములు చేశాము. ఇంకా హరిజనులకు సరియైన మేలు జరగలేదని అంటున్నారు. అందుకు విచారిస్తున్నాను" అని పూజ్యులు భారత ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూగారు అన్నారు. అది నేను పేపర్సులో చూశాను. మేము ఈ బడ్జెటుపైన బ్రతుకుతున్న వేదిలము. కాని హరిజనులు కోరినది ఈ ఉపన్యాసములో లేదు, ఏ చేతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నాము అని అంటారు. గ్రామ లెవెల్‌లో ఆది ఏమయి పోతున్నదో తెలియదు ఎలా ఖర్చు అవుతున్నదో తెలియదు అధ్యక్షా, స్వరాజ్యమువచ్చి 16 సంవత్సరాలైనా అస్పృశ్యత పోలేదు. గ్రామాలలో అస్పృశ్యత లేదు. అందువల్ల హరిజన సేవా సంఘాలుగాని, మరొకటిగాని పనిచేయక్కరలేదని గవర్నమెంటుకు కలెక్టర్లు రిపోర్టు ఇచ్చారు. ఇదివరకు ప్రతినెల హరిజన దినోత్సవము అనిచేస్తూ వుండేవారు. కాని ఈ నాడు హరిజనుల సమస్య తేలిపోయినదని, అది చంద్రమండలానికి పోయిందనే ఉద్దేశముతో హరిజన కార్యక్రమము ఏదీ జిల్లా లెవెల్‌లో జరగడలేదు. సబ్‌డివిజన్ లెవెల్‌లో హరిజనుల కష్టసుఖాలు చూడబడవు. జిల్లాపరిషత్తు లెవెల్‌లోనో, కలెక్టరు లెవెల్‌లోనో హరిజనుల కార్యక్రమములు జరుగుతాయని గత 4 మాసాలనుంచి

చెబుతున్నాను. చీఫ్ సెక్రటరీ శ్రీ యమ్. పి పాయ్ మొదలైనవారితో ఒక హైపవరు కమిటీని వేశారు ఆ కమిటీ రిపోర్టు ఇంగ్లీషులో వుంది. ఇప్పుడున్న పద్ధతిలోవుంటే హరిజన కార్యక్రమాలు బాగావుంటాయని ఆ రిపోర్టులో వ్రాయబడింది. ఇక్కడ 45, 50 మంది హరిజనశాసన సభ్యులము వున్నాము. హరిజనుల సమస్యలు పరిష్కత్తు లెవెల్‌లో ఆలోచిస్తే బాగుంటుందని చెబితే ఇప్పుడున్న పద్ధతే బాగావుంది అని ఆ కమిటీ చెప్పినది. మేము 50, 60 లక్షల జనాభాకు ప్రతినిధులుగా వున్నాము, నూటికి నూరుమంది హరిజనులు ప్రభుత్వాన్ని support చేస్తున్నారు. ఏ కొద్దిమందో అప్పోజిషన్ వారిని support చేస్తే చేయవచ్చు. అప్పోజిషన్ పార్టీలో వున్న ఒకరు మాట్లాడుతూ సంవత్సరాలకొద్ది జరుగుతున్నది అని చెప్పారు. అసలు అపోజిషన్‌వారు ఏమీ జరగలేదని అంటున్నారు. ఆ దినేను ఒప్పుకోను. చేస్తున్నారుకాని అది చాలదు ఇంకా చేయాలి అని మేను చెబుతున్నాము. ఇప్పుడు గున్నయ్య మాట్లాడు తున్నాడు అంటే గున్నయ్యగా మాట్లాడు తున్నాడా, లక్ష జనాభాకు ప్రతినిధిగా మాట్లాడుతున్నాడని ప్రభుత్వము గుర్తించాలి. మా గోల ఇలాగే వుంటుంది. వారిపని అట్లాగే వుంటుంది. కాగితాలు అలాగే నడుస్తాయి. ఈ మధ్య మద్రాసుకు సరిహద్దుకు ప్రాంతములో 3, 4 రోజులు camp వేశాను. మద్రాసు రాష్ట్రములోవున్న కొంతమంది హరిజన నాయకులు నేను కలిశాము. అక్కడ హరిజనులకు చాల ఉపకారము చేస్తున్నారు. మద్రాసునుంచి విడిపోయివచ్చిన వసతి చేయలేక పోతున్నాము అంటే విచారకరముగా వుంది. హరిజనులు బాగా వున్న నాడే దేశము బాగుంటుంది. ఆప్పుడు సమస్యలుండవు. సెక్యూరిటీపైన బంగారపు పనివారికి రు 1000/-లు ఇవ్వడానికి ఏర్పాటు చేసినందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. వారివృత్తిపోయినదని ప్రభుత్వము గుర్తించినది. చిన్న పరిశ్రమలు పెట్టుకొని బ్రతుకుతారు 16 సంవత్సరాలైన reservation ఇవ్వడమేమా [illegible] T. A డబ్బులు తీసుకొని ఇంటికివెళ్ళి చొక్కాలు, కోటు వేసుకొని వుంటే మా పొరుగున వున్న హరిజనుడు గున్నయ్య కడుపు ఎప్పుడు కోస్తామురా అని చూస్తూ వుంటారు. ఇలాంటి పరిస్థితులలో ప్రజా ప్రాతినిధ్యము ఎందుకు అని అడుగుతున్నాను. Reservation తీసివేయండి. వారి కడుపుకు మేము బాధ కల్గించాము కాబట్టి వారి కష్టసుఖాలు ప్రభుత్వానికి నివేదించే బాధ్యత మా మీద వుంది. మేను వారి తరపున వచ్చాము. అది చేసే బాధ్యత ప్రభుత్వముపైన వుంది. హరిజనుల తరపున మేము ఇక్కడకు వచ్చాము. మేము చెప్పినది జరుగక పోవడమువల్ల హరిజనులు అప్పోజిషన్ పార్టీలకు వెళ్ళిపోవడము జరుగుతుంది. ఇలా జరగకుండా ప్రభుత్వము నేను చెప్పినది గుర్తించి కనీసము కోటి రూపాయలైన ప్రతిబడ్జెటులో హరిజనులకు

కేటాయించాలని మనవి చేస్తున్నాను. సెక్యూరిటీమీద రు. 1000లు ఇస్తే వ్యాపారము చేసుకొంటారు. ఈ మధ్య చర్మకార పారిశ్రామికులని కొంతమంది మహానాయకులు లేచారు. 4, 5 వేలు కేటాయించారు. ఆ డబ్బును వారి ఇష్టమువచ్చినట్లు ఖర్చు చేస్తున్నారు. ఇంకొక 10 లక్షలు ఖర్చుపెట్టనివ్వండి. అలాగే మాలో రెల్లి, చత్తడి మొదలైనవారు వున్నారు. వీరు పిండి వుడకపెట్టుకొని తిని కాలము గడుపుచున్నారే గాని 10 లైనా లేవు. గ్రామాలలో అప్పుదొరకదు. సెక్యూరిటీపైన రు 1000లు ఇస్తే వారు బాగుపడడానికి అవకాశము వుంటుంది.

ఇక హరిజనులకు ఇళ్ళస్థలాలు ఇస్తున్నారు. సంతోషము. 5 సెంట్లు తీసుకొన్న వీరంతా 10 సంవత్సరాలైన ఇళ్ళు కట్టలేకపోతున్నారు. దీనికి కారణము డబ్బు లేకపోవడమే. పెంకుటిళ్ళు కట్టమంటారు. మా ప్రాంతములో కంబలవలస అనే గ్రామము వుంది. అక్కడ హరిజనులు 5, 6 వేలు ఖర్చుపెట్టారు. ఇంకా 10 వేల రూపాయలు రావాలట. రెండుసార్లు డైరెక్టరు ఆఫీసుకు వెళ్ళి స్వయముగా మనవి చేశాను. మనవిచేసి 15 రోజులయినది. నేను ఇక్కడే వున్నాను. డైరెక్టరు ఆఫీసు ఇక్కడేవుంది. కాని ఒక M. L. A. వచ్చి చెప్పారుకదా అని అయినా నాకు ఇప్పటికీ తెలియజేయలేదు అధ్యక్షా. కంబలవలస ఎక్కడ వుంది, హైదరాబాదు ఎక్కడ వుంది. పేదవాడు 100 రూపాయలు ఖర్చు పెట్టుకొని ఇక్కడకు ఎలా రాగలడు? వచ్చిఏమి చేయగల నేను పది సంవత్సరాలనుండి ఇలాంటి బడ్జెటులు చూస్తున్నాను. ప్రభుత్వం ఏమీ చేయలేదని నేను చెప్పటం లేదు. కాని అది చాలటం లేదని చెబుతున్నాను. ప్రజా ప్రతినిధులు చెబుతున్నారని వారికి రు 4 కోట్ల 1/2 లక్షలు కేటాయిస్తున్నారు. అది జిల్లా వెల్ఫేర్ ఆఫీసరుకు, అక్కడి ఉద్యోగుల జీతాలకు, జీపులకు, కార్లకు ఖర్చు పెడుతున్నారు. రిజర్వేషన్ అని మా పేరు పెట్టి వారికి ఖర్చు పెడుతున్నారు. అలా చేయటంకంటే ఆ తీసేయటం మంచిదని మనవి చేస్తున్నాను. మద్రాసులో హరిజనులకు ఇండ్లు ఇవ్వటమేగాక, సంతలలో ఎడ్లు కొని ఇస్తున్నారు. ఇక్కడ ఏమి జరుగుతున్నది? ఈ మధ్య నేను ఆనంతపురం వెళ్ళాను. అక్కడ లక్ష రూపాయలు ఖర్చుచేసి హరిజనులకు కాలని కట్టారు. అక్కడ ఇండ్లు లేవు, పెంకులు లేవు, హరిజనులు లేరు. నాగిరెడ్డిగారితో కలసి వెళ్ళాను నా పరిస్థితి చాలా కష్టం అయింది. అక్కడ officer మీద ఏమి యాక్షన్ తీసికొన్నారు? వార్డెన్ తిన్నాడో, కంట్రాక్టర్ తిన్నాడో ఎవరు తిన్నారో విచారించి కఠిన చర్యలు తీసికొన్నారా అని అడుగుతున్నాను. ప్రభుత్వం ఏమీ చేయలేకపోతే హరిజనులకు, గిరిజనులకు సంబంధించిన పనులు నేరుగా కలెక్టరుకు అప్పగించండి అని

ప్రార్థిస్తున్నాను. కేటాయించిన డబ్బు అయినా సద్వినియోగం అయ్యేటట్లు చూడ వలసిందని కోరుతున్నాను. హైస్కూల్స్‌లోని విలేజెర్స్‌కు 200, 300 రూపాయలు గ్రాంటు, సబ్సిడి ఇస్తున్నారు. కాని డైరెక్టర్ ఒక స్కూలుకు 20 రూపాయలు, ఒక చోట 200 రూపాయలు ఇలా సర్దుతున్నాడు. అలా కాక ప్రతిచోటా సమానంగా ఇచ్చి హాస్టల్స్ ఎక్కువచేస్తే బాగుంటుంది. గవర్నమెంట్ హాస్టల్స్ పెడితే బాగుంటుందని కోరిక. పార్వతీపురంలో వున్న గవర్నమెంట్ హాస్టల్‌లో మొదట్లో 80 మంది పిల్లలు వుంటే ఈ మధ్య 30 మందికి తగ్గిపోయారు ఆ హాస్టల్‌లో ఒక బంట్రోత్, ఒక రికైర్డ్ ఆఫీసర్ వార్డెన్ వున్నారు. వారు ఆ డబ్బు తింటున్నారు. పిలు ఉండ్లలో వుంటున్నారు. ఆ విషయం వెల్‌ఫేర్ ఆఫీసరుకు, కలెక్టరుకు చెప్పానుకాని వారు చూడలేదు. దయయుంచి ప్రతిహైస్కూలుదగ్గర 20 మంది పిల్లలకు తక్కువ కాకుండా ఒక సబ్సిడీ హాస్టలు పెట్టి అక్కడ వున్న హరిజన గిరిజనుల విద్యార్థుల కష్టాలను తీర్చాలని ప్రార్థిస్తున్నాను. సోషల్ వెల్‌ఫేర్‌కు గ్రాంటులు ఇచ్చారు. ఖర్చుపెట్టవలసింది వెనకవేజీలో వ్రాశారు. అదిచూసే నేను అన్నాను ఆది ఆకాశంలో స్పుత్నిక్‌లాగా వుందని. ఏ గ్రామంలో ఏ పని జరిగింది ? సభ్యులతో ఒక కమిటి వేయమని చెబుతున్నాను. రెండు సంవత్సరాలనుండి రాష్ట్రంలో సోషల్ వెల్‌ఫేర్ కమిటి లేదు. వుంటే డైరెక్టరుతో దెబ్బలాడి అయినా పనులు చేయించుకోవచ్చు. జిల్లా పరిషత్తులలోకూడా పలుకుబడివున్న వారికే పనులు జరుగుతాయి. హరిజన వ్రవాడికి బంట్రోతుపని కూడా దొరకటం లేదు. మంత్రిగారు హరిజనులకు సేవచేయటానికి ఉత్సాహ పడుతున్నారు. కాని క్రిందవారు సరిగ్గా చేయటం లేదు. ముఖ్యమంత్రిగారు సోషల్ వెల్‌ఫేర్ మంత్రిగారు ప్రతి జిల్లా వెళ్ళి అక్కడ హరిజనుల సమస్యలను తెలుసుకోవాలి. అసలు మంత్రులు ఆఫ్ఘానిస్థాన్‌లలో టూర్ చేయరు. ఎప్పుడు మద్రాసు వెళ్ళే విమానం, విశాఖ పట్టణం వెళ్ళే విమానంలో ప్రయాణం చేయటం తప్ప కొండపల్లి ఎలా వుందోచూడరు. కనుక అన్ని ప్రాంతాలు చూసి హరిజనుల కష్టసుఖాలు విచారించాలని కోరుతూ, నాకీ అవకాశాన్ని ఇచ్చిన మీకు ధన్యవాదాలు అర్పిస్తూ ఇంతటితో సెలవు తీసి కొంటున్నాను.

శ్రీ డి. సీతారామయ్య :— అధ్యక్షా, మన రాష్ట్రంలో వ్యవసాయ కార్మికులుగా హరిజనులు, గిరిజనులు హెచ్చు భాగంగా వున్నారు. వారి పరిస్థితిగురించి కమీషనర్ ప్రాంతాల్ అక్కడ విషయం తెలియజేశారు. హరిజనులు, గిరిజనులయొక్క సంవత్సర ఆదాయం 80 రూపాయలు మించకుండా వుంటుందని వారు తెలియజేశారు.

అంటే రోజుకు మూడున్నర అణాలు మాత్రమే వారికి ఆదాయం వస్తుందన్నమాట మూడున్నర అణాలతో జీవితం గడవడం వారికి దుర్భరంగా వుంది. ఇదివరకు ముఖ్య మంత్రిగావున్న సంజీవరెడ్డిగారు సెక్రటేరియట్‌లో వీడ్కోలు ఇచ్చిన సందర్భంలో మాట్లాడుతూ అదే విషయాన్ని తెలియచేశారు. వారికి భూములు లేవు. వడ్డీ వ్యాపారుల బాధ ఎక్కువగా వుంది. వారానికి పది రూపాయలు అప్పు తీసుకొంటే రెండున్నర రూపాయలు వడ్డీక్రింద కట్టుకోవలసిన దుర్భర పరిస్థితిలో వున్నాడు. అతనికి అప్పు దొరకడంలేదు ప్రభుత్వం నుండి. ఇతరులనుండి తెచ్చుకొంటే హెచ్చు వడ్డీ ఇచ్చుకోలేని పరిస్థితిలో వుంటున్నాడు. వారికి సంవత్సరంలో 195 దినములు మాత్రమే కూలీ దొరుకుతుందని, 5 నెలల 10 రోజులు పనిలేకుండా వుంటున్నాడని శ్రీకాంత్ చెప్పారు. హరిజన, గిరిజన కుటుంబాలు వారానికి ఎన్ని రోజులు పస్తుంటున్నాయో ఆలోచించాలని కోరుతున్నాను. ఏజన్సీ ప్రాంతాలలోవారు ఆకులు తిని జీవిస్తున్నారు. రాయలసీమలో తెలంగాణాలో హరిజనులు, గిరిజనులు ఎంతో నికృష్ట జీవితం గడుపుతున్నారు. వంటిండా బట్టలేదు, తలకు చమురు లేదు, ఇంటిలో దీపం లేదు, గుడిసెలపై కప్పలు ఎగిరిపోతున్నాయి. ఇటువంటి పరిస్థితులలో జీవనం చేస్తూ ఉండేటటువంటి వారికి కూడ ఆశ చూపుతూ ఉన్నది ఈ ప్రభుత్వం అన్నట్లుగా ఈ పద్దును ప్రవేశపెడుతూ మంత్రిగారు ఒక విషయాన్ని తెలియజేశారు. అదేమిటంటే సోషలిస్టు తరహా సమాజాన్ని నిర్మించడం మా ధ్యేయమని అందుకొరకై సమాజములో ఉన్నటువంటి ఆర్థికమైన హెచ్చు తగ్గులను నిదానముగా పరిష్కారము చేస్తామని చెబుతూ ఏవో స్వల్పమైనటువంటి సౌకర్యాలు కల్పిస్తామని తెలియజేశారు. ఆ స్వల్పమైన సౌకర్యాలు మన రాష్ట్రంలో ఉండే 20 వేల గ్రామాలలో 100, 200 గ్రామాలకో కలుగజేస్తున్నారు. హరిజనుల పిల్లకాయలు, గిరిజనుల పిల్లకాయలకు; సుగాలీలకు, ఎరుకులకు, ఏనాదీలకు ఆ గ్రామాలలో మిడ్‌డేమీల్సు, పలుకలు, పుస్తకాలు మేము కొనియిస్తున్నామని చెబుతున్నారుగాని మిగతా వేలాది గ్రామాలలో ఉన్న ఈ నికృష్ట జీవితం గడిపేటటువంటి వారికి అంటే హరిజనులకు, సుగాలీలకు, ఎరుకలు, ఏనాదీలకు, అటువంటి సహాయం ఏమాత్రము కలుగచేయలేదు. ఈ ప్రభుత్వం వారిని దరిద్రదేవతకు ఆహుతి చేస్తూ ఉన్నదన్నమాట. ఇటువంటి పరిస్థితులలో ముఖ్యంగా ప్రభుత్వం చేయవలసినది. ఏమిటంటే ఈ బాధ పడుతున్నటువంటి ఈ జనాభాకు అందులోకూడ ఆదాయం వచ్చే ఉద్యోగంకాని ఆదాయం రాగలిగినటువంటి భూవసతిగాని కల్పించడం వారి ప్రధాన కర్తవ్యం. ఆ కరవ్యాన్ని ఈ ప్రభుత్వం ఎంతవరకు సెరవేరిన్చదని మనంచూస్తే ఏమీ కూడ సెరవేర్చలేదు. తిరస్కరించి పారే

Denotified Tribes: For Denotified Tribes (*i. e.* Vimukthajathis) an amount of Rs. 25.70 lakhs has been provided under the Centrally sponsored Schemes, for opening special schools and provision of houses and wells, and supply of plough bullocks and ploughs and carts. For 1963–64 Rs. 5.65 lakhs has been provided. For 1964–65 Rs. 6.43 lakhs is proposed. In addition to this, an amount Rs. 2.48 lakhs was spent during 1963–64 and for 1964–65 an amount of Rs. 2.65 lakhs has been provided which includes Rs. 30.000 for boarding grants, Rs. 56.000 for scholarships, Rs. 5,000 for sinking of wells and the rest for Denotified Tribes schools in Telangana and for the Women's Welfare Centres and mid-day meals for Denoti-

fied Tribes in Guntur, Nellore, Kurnool and Chittoor Districts.

Concession Granted to Scheduled Tribes,

Scheduled Castes and Other Backward Classes

In addition to the above facilities the usual concessions in respect of education and reservation of posts in Government Services, etc., for the members of Scheduled Castes, Scheduled Tribes and Other Backward Classes are being continued. Orders have been issued to make the list of Other Backward Classes maintained by Social Welfare Department as null and void with effect from 1-4-1964. As per the orders issued the benefits will be extended to those families whose income is below Rs. 1,500 per annum, irrespective of caste or community.

Social and Moral Hygiene Schemes

There are five State After Care Homes for Men at Hyderabad. Guntur, Rajahmundry, Khammam and Anantapur. The State After Care Home at Rajahmundry has been opened by abolishing the four District Shelters at Visakhapatnam, Kurnool, Mahabubnagar and Sangareddy under Plan. The Homes at Hyderabad and Rajahmundry are Correctional and the rest are non-correctional. The Beggar Home at warangal has been abolished as its existence is considered to be not worth while in the absence of the Beggary Act. It is propased to utilise the amount for some other useful scheme. Out of two Beggar Homes at Hyderabad under the Non-Plan one Home has been handed over to Municipal Corporation on 1—10—1963 with budgetory provision consequent on the enforcement of Beggary Act in twin cities. The other Beggar Hom has been ordered to be transferred to the control of Muni-

cipal Corporation with effect from 1-6-1964 with budgetory provision. There is also one Boy's Club in Hyderabad City under the control of the Police Department which is financed by this Department. The amount for these two Beggar Homes and Boys Club has been moved under Demand No. XXVII.

The expenditure on the State After Care Homes for Men at Hyderabad, Guntur, Khammam and Anantapur, the Boys Club in the Hyderabad City and on the Beggar Homes at Hyderabad is being met from the Normal Budget while the expenditure for the State After Care Home, Rajahmundry and on the Beggar Home at Warangal till the date of its closure was met from Plan budget.

The following are the amounts provided for the State After Care Homes and Beggar Homes.

	Normal Bubget for 1963-64	*Normal Budget for* 1964-65
State After Care Homes for Men ...	1,81,500 *Plan*	1,52,000
State After Care Home for Men ...	34,000	34,000
Beggar Homes ...	66,000	66,000

Statistics showing the expenditure incurred on important schemes is appended.

Statement showing the No. of Government Hostels, Subsidised Hostels, amounts spent and the No. of Boarders benefited from 1960–61

GOVERNMENT HOSTELS

	No. of Govt. Hostels	*Amount spent on provision*	*No. of Boarders benefited*
1960–61.			
Andhra	50	6,91,000	2,801
Telangana.	28	3,07,000	1,876
	78	9,98 000	4,677
1961–62.			
Andhra.	62	8,21,006	2,946
Telangana,	34	4,92,019	2,085
	96	13,13,025	5,031
1962-63.			
Andhra.	65	8,52,843	3,136
Telangana.	38	5,56,599	2,205
	103	14,09,442	5,341
1963–63.			
Andhra.	75	10,11,100	3,436
Telangana.	50	6,61,400	2,555
	125	15,72,500	5,991

SUBSIDISED HOSTELS

	No. of Subsidised Hostels	*Amount spent on provision*	*No. of Boarders benefited*
1960–61.			
Andhra.	416	16,79,400	11,196
Telangana.	78	3,88,900	2,593
	494	20,68,300	13,789
1961–62.			
Andhra.	575	23,20,000	15,407
Telangana.	101	5,07,500	3,383
	676	28,27,500	18,790
		(includes additional allotment)	
1962–63.			
Andhra.	646	37,01,650	24,677
Telangana.	136	6,82,950	4,553
	782	43,84,600	29,230
		(includes additional allotment)	
1963–64.			
Andhra.	736	24,29,500	16,197
Telangana.	150	7,06,000	4,710
	888	31,36,000	20,907
		(exclusion of addl. allotment applied for)	

Statement showing the particulars of Government of India Scholarships sanctioned from 1959–60 onwards

Community	*No. of applications sanctioned*	*Expenditure*
1959–60.		
Scheduled Castes.	1,815	8,73,143
Scheduled Tribes.	93	44,512
Other Backward Classes.	1,955	12,86,989
	3,863	22,04,644
1960–61.		
Scheduled Castes.	2,209	10,97,977
Scheduled Tribes.	122	56,652
Other Backward Classes.	1,793	13,3[illegible],866
	4,124	24,85,495
1961–62.		
Scheduled Castes.	2,574	13,12.120
Scheduled Tribes.	144	79.613
Other Backward Classes.	1,772	13,24,532
	4,490	27,16,265

Community	*No. of applications sanctioned*	*Expenditure*
1962–63.		
Scheduled Castes.	3,474	17,10,913
Scheduled Tribes.	185	1.09,826
Other Backward Classes.	1,727	13,70,296
	5,386	32,10,453
1963–64.		
	(So far sanctioned)	
Scheduled Castes.	3,031	15,94,232
Scheduled Tribes.	176	1,02,128
Other Backward Classes.	1,799	13,29,800
	5,006	30,26,160

PARTICULARS OF STATE SCHOLARSHIPS

Caste	1960–61		1961–62		1962–63	
	Number of applications sanctioned.	*Amount sanctioned*	*Number of applications sanctioned.*	*Amount sanctioned.*	*Number of applications sanctioned.*	*Amount sanctioned.*
1	2	3	4	5	6	7
Scheduled Castes.	56,225	21,34,268	40,215	22,12,254	50,058	24,93,650
Scheduled Tribes.			2,782	67,500	1,331	29,010
Denotified Tribes.			1,441	43.744	2,451	52,675
Harijan Converts.	9,909	11,28,620	10,434	11,89,123	10,506	11,98,929
Other Backward Classes.	16,300	17,68,725	16,784	17,28,698	17,277	19,53,520
Total.	82,434	50,31,613	71,656	53,41,319	81,623	57,27,784

Women's Welfare Department

The work of the Women's Welfare Department comprises educative, preventive, protective and rehabilitative aspests of Social Welfare Service to the women folk and children.

The following provisions in respect of certain women's welfare institutions are included under Demand No. XXVIII:—

Plan Budget :—

State After Care Home for Women	...	Rs. 1.26,000

Normal Budget :—

(1) Grants to Social Welfare Advisory Board	...	Rs. 31,700
(2) Women's Welfare Braches and Refresher Course in Agency areas	...	Rs. 1 28,900
(3) Social assistance to sick and infirm	...	Rs. 5,000
(4) State After Care Homes for Women (including Training-cum-Production Centres).	...	Rs. 3,71,200
(5) District Shelters for Women...		Rs. 52,100

The following are the important Schemes implemented by the Women's Welfare Department :—

1. *State After Care Homes* :— These Homes were started during the second Five Year Plan period under the Social and Moral Hygiene Programme and they are

intended for the admission of women who have had moral lapses and who seek State protection of their own accord. There are four such Homes in the State one each at Rajahmundry, Kurnool, Mahabubnagar and Hyderabad. The total number of women rehabilitated so far through the above Homes is 519. A sum of Rs. 4.97 lakhs has been proposed for these Homes for 1964–65.

2. *Andhra Pradesh State Social Welfare Advisory Board* :— The Andhra Pradesh State Social Welfare Advisory Board examines the applications from nonofficial Women's and Children's Welfare Organisations and makes recommendations to the Central Social Welfare Board for sanction of grant-in-aid to such organisations. Half of the expenditure on the establishment of the State Social Welfare Advisory Board is paid by the State Government for which a sum of Rs. 31,700 is proposed to be provided in the Budget for 1964–65.

3. *Women Welfare Branches and Refresher Course in Agency Areas* :— For the amelioration of Tribal women and children, Women Welfare Braches were opened in Agency areas of Andhra and Telangana regions. Refresher Course is also provided for the field staff in those branches. A sum of rupees 1,28,900 is proposed to be provided in the Budget for 1964–65.

4. *Social Assistance to Sick and Infirm in Agency Areas* :-Deserving tribal women are being given assistance during and immediately after confinement. The destitute and the sick and the infirm will also be benefited by this scheme. An amount of Rs. 0.05 lakhs is proposed to be provided during 1964–65.

5. *District Shelters* :—Under the Social and Moral Hygiene Programme, four District Shelters were started

in the Second Five Year Plan period and they are being continued. These Shelters are located in Visakhapatnam, Eluru, Vijayawada and Sangareddi. They are short-stay shelters for women who have had moral lapses and who are exposed to moral danger and are in need of State assistance for rehabilitation. They are kept in these shelters for three days to three months, and if they are not rehabilitated, they are shifted to State After Care Homes. A sum of Rs. 52,100 is proposed to be provided for these shelters for 1964-65.

The details of other institutions and schemes which have not been included in Demand No. XXVIII are also given below.

1. *Services Homes* :—These Homes render service to destitutes, needy widows, deserted wives and women devoid of means of livelihood. There are three Service Homes at Hyderabad, Anantapur and Kannapuram. Training-cum-Production centres and children sections were opened in the Service Homes at Hyderabad and in the Service Homes at Hyderabad and Anantapur during 1961-62. Under this scheme, a target of four production units and two children sections was fixed for the entire plan and this target was achieved during 1963-64.

2. *Children's Homes*: These Homes are intended for orphans and destitute children in the age group of 7-18 years. Children are maintained in these Homes and educational facilities are provided for them in the local institutions. For the benefit of such children 15 Homes have been opened so far and one more Home is proposed to be opened during 1964-65. The strength of each Home is 35 and provision for 10 additional seats is proposed to be made in these Children's Homes for the year 1964-65.

3. *Balavihars*:— These institutions are intended to provide recreational and cultural activities to the poor children who have no such facilities in their homes. Pre-basic classes are conducted in the mornings in Balavihars. 28 Balavihars are scheduled to be opened during the Third Plan period, out of which 21 Balavihars have so far been opened. The remaining 7 Balavihars are proposed to be opened during 1964-65. The strength of each Balavihar is 50.

4. *Creche-cum-pre-Basic Classes*:— The toddlers of working women are looked after during the day in these centres while the mothers are away for the field work. Pre-basic classes are conducted for children below six years. So far six such institutions have been opened, out of which two are in the Tribal areas. The strength in each institution is 50.

5. *Grant-in-aid to Social Welfare Institutions*:—Under the scheme grant-in-aid is being given to the non-official Social Welfare Institutions which are devoted for the welfare of women, children and the handicapped and assistance in kind and cash is also rendered for the poor deserving women to make them self supporting.

అనుబంధం

సభాపతి మహాశయా !

మెడ్యూలు కులాలు, మేడ్యూలు తెగలు మొదలైనవారి సంక్షేమం కోసం రూ. 4,19,50,800 లకు బడ్జెటు డిమాండును ప్రతిపాదించే అవకాశం మరోసారి నాకు లభించింది. 1963–64 సంవత్సరానికి ఇందునిమిత్తం మంజూరయిన మొత్తం రూ. 3,33,96,700 లు మాత్రమే.

ఆదాయంలో మెచ్చుతగ్గులను క్రమేణా తొలగించి పారిశ్రామిక వ్యవసాయోత్పత్తులను అధికంచేయడంద్వారా పౌరులందరికీ ఉత్తమ జీవనపరిస్థితులను కల్పించే నిమిత్తం సోషలిస్టు పద్ధతి సమాజాన్ని నెలకొల్పేటందుకు మనం బద్ధ కంకణులమై ఉన్నాము. కేవలం పుట్టుకమాత్రంచేత ఏర్పడే ప్రతిబంధకాల నుండి మన రాష్ట్రంలోని ప్రతివ్యక్తికీ ఆధ్యతనభావిలో విముక్తిని ప్రసాదించే టందుకు మన ప్రభుత్వం గట్టి పూనిక వహించింది. సమానావకాశాలు, ఆత్మ గౌరవహక్కు, మనిషిగా గౌరవింపబడటం — ఇవన్నీ సమాజంలోని బలహీన వర్గాల వారికి కలిగించటమే ప్రభుత్వ ఆశయం. ఒక్క కలంపోటుతోగాని మంత్రదండాన్ని ఉపయోగించిగాని ఈమార్పులను తేవడం సాధ్యంకాదు. కృత నిశ్చయంతోను, పట్టుదలతోను, ఉత్సాహంతోను సాంఘిక సమానతను సాధించి శతాబ్దాల పర్యంతం, జరిగిన నిర్లక్ష్యాన్ని తొలగించే నిమిత్తం దుష్కరమైన ఈ కార్యంలో విజయం పొందడానికి ప్రభుత్వం సర్వదా ప్రయత్నిస్తున్నది. హరిజనులు, గిరిజనులు, ప్రజలలో సాంఘికంగా వెనుకబడిన ఇతర వర్గాలవారి విషయంలో ప్రత్యేక బాధ్యతలను మనపై రాజ్యాంగంలోని ఆదేశ సూత్రాలు విధిస్తున్నాయి. ఈ ఉన్నతాశయ సాధనంకోసం బడ్జెటులో గణనీయ భాగం ప్రత్యేకించ బడుతున్నది. సాధించిన లక్ష్యాలను ఖర్చుపెట్టిన డబ్బుతో బేరీజు వేయడంగాని లెక్కల పట్టీలోని అంకెలమాదిరి మానవులతో వ్యవహరించడం గాని చేయడంలేదని సభవారికి హామీఇస్తున్నాను. ఈ విషయంలో జరుగుతున్న కృషి తగినంత గా లేకపోవచ్చు. అయితే ఇది సానుభూతి లోపంవల్ల మాత్రంకాదు. నిధుల కొరతే ఇందుకు కారణం. 1957–58 లో సాంఘిక సంక్షేమ బడ్జెటు రూ. 1,78,48,800 లు మాత్రంకాగా ఇప్పుడు ఇది రూ. 4,19,50,800 లు అయిందని చెప్పడానికి సంతోషిస్తున్నాను. సాంఘిక సంక్షేమం, అభివృద్ధికి సంబంధించి తీవ్ర కార్యక్రమం ఏర్పాటుచేయడం ఎంతో అభిలషణీయమే కాకుండా సాధ్యమవుతుంది కూడ. అత్యవసర పరిస్థితి. శత్రువు పొంచివుండటం లేకపోయి నట్లయితే ఇది ఆచరణ సాధ్యమయివుండేవి.

నిరుద్యోగులకు భత్యాలిచ్చే పద్ధతిని అమలుపరచడం సులభమే. అయితే దీని వల్ల ప్రభుత్వానికిగాని, బత్తెం పొందేవారికిగాని సంతృప్తి ఉండదు. వ్యక్తి ఆత్మ గౌరవాన్ని పెంపొందించడానికి, అతడు గౌరవప్రదంగా జీవించడానికి, ఆర్థికంగా గౌరవస్థానాన్ని పొందడానికి అవసరమైన పరిస్థితులను కల్పించడంకోసం విద్యకు ప్రముఖస్థానం ఇవ్వడం అవసరం. ఈ విషయంలో మనం చాలవరకు విజయం సాధిస్తున్నాము. అయినా ఇంకా ఎక్కువ నిధులతో మరింత ప్రగతిని సాధించడానికి ఎంతో అవకాశముంది.

షెడ్యూల్సు తెగలు

ఆంధ్రప్రదేశ్‌లో షెడ్యూల్సు ప్రాంతాలు ఆంధ్ర ప్రాంతంలోని శ్రీకాకుళం, విశాఖపట్టణం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాలలోను, తెలంగాణా ప్రాంతంలోని ఆదిలాబాదు, వరంగలు, ఖమ్మం, మహబూబునగరు జిల్లాలలోను ఉన్నాయి. 1961 జనాభా లెక్కల ప్రకారం షెడ్యూ తెగల జన సంఖ్య దాదాపు 13,24,368. షెడ్యూలు ప్రాంతాల విస్తీర్ణం 11,342 చదరపుమైళ్ళు.

షెడ్యూలు తెగలవారి ఆర్థికపరిస్థితులను మెరుగుపరచి షెడ్యూలు ప్రాంతాలను అభివృద్ధిచేసే నిమిత్తం ఈ క్రింది ప్రత్యేక కేటాయింపులు రెండవ, మూడవ ప్రణాళికల కాలంలో చేయబడినాయి. గిరిజన సంక్షేమంకోసం అనేక ప్రభుత్వశాఖలు సాధారణ నిధులనుండి ఖర్చుచేసిన-లేక ఖర్చుపెడుతున్న మొత్తాలకు, రాష్ట్ర నిధులలోనుండి ఏటా చేయబడుతున్న సుమారు రూ. 50 లక్షల కేటాయింపుకు అదనంగా ఈ క్రింది ప్రత్యేక కేటాయింపులు చేయబడినాయి.

రెండవ ప్రణాళికా కాలం రూ. 317.04 లక్షలు.
మూడవ ప్రణాళికా కాలం రూ. 234.61 లక్షలు.

1963–64 సంవత్సరానికి రూ. 32.00 లక్షల మొత్తం కేటాయించబడింది. 1964–65 సంవత్సరానికి చేసిన కేటాయింపు రూ 45.00 లక్షలు. సాధారణ బడ్జెటులో చేసే కేటాయింపులుకాక (1963-64 లో రూ. 53.22 లక్షలు 1964-65 లో రూ 45.397 లక్షలు) అదనంగా యీ ప్రణాళికా కేటాయింపులు చేయబడినాయి.

మూడవ పంచవర్ష ప్రణాళికా కాలంలో షెడ్యూలు తెగల సంక్షేమంకోసం ఈ క్రింది ప్రత్యేక పథకాలు అమలుపరచబడుతున్నాయి—

1. విద్య:— గిరిజన బాలబాలికలకు విద్యా సౌకర్యాలను కలిగించే ఉద్దేశంతో ఈ క్రింది పథకాలు అమలుపరిచే నిమిత్తం 1963-64 సంవత్సరానికి రూ. 4.91 లక్షల మొత్తం కేటాయించబడింది.

(ఎ) కృష్ణదేవిపేట (విశాఖపట్టణం జిల్లా), కొత్తగూడ (శ్రీకాకుళం జిల్లా), కరకగూడెం (ఖమ్మం జిల్లా) లలో 3 ఆశ్రమ పాఠశాలల స్థాపన. ఈ పాఠశాలలు ఒక్కొక్కదానిలోను చేర్చుకోబడే విద్యార్థుల సంఖ్య 25.

(బి) ప్రాథమిక పాఠశాలలలో చదువుకొంటున్న గిరిజన విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ. 6 లు విలువచేసే పుస్తకాలు, పలకలు, దుస్తులు ఉచితంగా సరఫరా చేయడం.

(సి) ఆంధ్రలో నాలుగు బోర్డింగు హోంలు, 28 మధ్యాహ్న భోజన కేంద్రాలు ప్రారంభించడం. తెలంగాణాలో 16 మధ్యాహ్న భోజన కేంద్రాలను ప్రారంభించి, ఇప్పుడున్న 5 బోర్డింగు హోం లలో సంఖ్యను పెంచడం. ఈ బోర్డింగు హోంలు ప్రతి ఒక్కదానిలోను వరో 25 మంది బోర్డర్లు ఎక్కువగా చేర్చుకోబడతారు.

(డి) ఏజెన్సీ ప్రాంతాల్లో ఉపాధ్యాయులకు వసతి గృహాల నిర్మాణం.

(ఇ) ప్రీ-మెట్రిక్ గెడిడెన్షియల్ స్కూలను షిప్పులు మజూరుచేయడం.

పై పథకాల కొనసాగింపు నిమిత్తం 1964-65 సంవత్సరానికి రూ. 10 85 లక్షుల మొత్తం కేటాయించబడింది.

2. వ్యవసాయం:— 1963-64 లో ఈ క్రింది పథకాల కొనసాగింపు నిమిత్తం రూ. 1.20 లక్షుల మొత్తం ఖర్చుపెట్టబడింది. ఆ పథకాలేవంటే; 1961-62 లో ప్రారంభించిన 5 వ్యవసాయ ప్రదర్శన యూనిట్లు, 3 పైలట్ ప్రాజెక్టుల కొనసాగింపు; విత్తనాలు, ఎరువులు, వ్యవసాయ పనిముట్లు, క్రిమి సంహారక మందులను ఉచితంగా గిరిజనులకు సరఫరా చేయడం; 1961-62 లో వరంగలులో ప్రారంభించిన ఏజెన్సీ వ్యవసాయాధికారి కార్యాలయాన్ని నిర్వహించడం; కాడెద్దుల సరఫరా, గిరిజన ప్రాంతాల్లో కూడ పంచాయతి సమితులు ఏర్పాటు చేయబడినందువల్లను, వ్యవసాయాభివృద్ధి పంచాయతీ సమితుల ప్రథమ కర్తవ్యం గనుకను, యీ పథకాలన్నీ 1964-65 లో నిలిపివేయబడతాయి.

బొంబాయి పద్ధతి ననుసరించి మెడ్యాలు ప్రాంతాలలో అటవీ సహకార సంఘాలు ఏర్పాటు చేయడానికి సంబంధించిన ఒక క్రొత్త ప్రథకాన్ని మూడవ ప్రణాళికలో ప్రారంభించేటందుకు ప్రతిపాదింపబడింది ఇందునిమిత్తం కేంద్ర వాటాక్రింద భారత ప్రభుత్వంవారు మూడవ ప్రణాళికా కాలానికి రూ. 18·18 లక్షుల మొత్తం కేటాయించారు. ఈ పథకాల అమలుకు సంబంధించిన సవివరమైన ప్రతిపాదనలను రూపొందించే నిమిత్తం ఒక స్పెషలు ఆఫీసరును నియమించడానికి ఉత్తరువు లివ్వబడినాయి. ఈ ప్రతిపాదనలు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయి.

3. కుటీర పరిశ్రమలు:– గిరిజనులకు వ్యవసాయం ప్రధాన వృత్తి, పారిశ్రామికంగా వీరు చాలా వెనుకబడి వున్నారు. 1963–64 లో యీ క్రింది పథకాలను అమలుపరచే నిమిత్తం రూ. 1·71 లక్షల మొత్తం కేటాయించబడింది. శ్రీకాకుళం జిల్లాలోని సీతంపేట, భద్రగిరి బ్లాకులలోను, పశ్చిమ గోదావరి జిల్లాలోని పోలవరం, బుట్టాయగూడెం బ్లాకులలోను, ఖమ్మం జిల్లాలోని భద్రాచలం, అశ్వారావుపేట, నూగూరు బ్లాకులలోను వడ్రంగానికి సంబంధించిన శిక్షణ–ఉత్పత్తి కేంద్రాలు; విశాఖపట్టణం జిల్లాలోని చింతపల్లిలో పట్టుపరిశ్రమ అభివృద్ధి; కర్నూలు, అనంతపురం జిల్లాలలో ఒక చాపల అల్లకం కేంద్రం, నార పరిశ్రమకు సంబంధించిన రెండు శిక్షణ – ఉత్పత్తి కేంద్రాలు. ఈ పథకాల కొనసాగింపు నిమిత్తం 1964-65 సంవత్సరానికి రూ. 1·60 లక్షల మొత్తం కేటాయించబడింది.

4. కాలనీలు:– గిరిజనుల ప్రధాన వృత్తి 'వ్యవసాయం' వీరు 'పోడు' వ్యవసాయానికిఅలవాటుపడ్డారు. చాలా పాతకాలం పద్ధతులలో వీరు ఈ మార్పిడి సాగు చేస్తారు. గిరిజనులచేత 'పోడు' వ్యవసాయాన్ని మాన్పించి వారు స్థిరంగా ఒక తావులో వ్యవసాయం చేసేటట్లు చేయడంకోసం వ్యవసాయ కాలనీలు ఏర్పాటు చేయబడ్డాయి. ఈ కాలనైజేషను పథకం నిమిత్తం 1964–65 సంవత్సరానికి రూ 1·75 లక్షల మొత్తం కేటాయించబడింది. అమీనాబాదు, గుజ్జుమామిడివలస, తాజపిగిలలో రెండవ ప్రణాళికా కాలంలో ప్రారంభించిన ఈ కాలనైజేషన్ పథకాల కోసం 1964–65 సంవత్సరానికి రూ. 1.50 లక్షల మొత్తం కేటాయించబడింది.

5. రోడ్డు సౌకర్యాలు:– సరైన రోడ్డు సౌకర్యం లేకపోవడమన్నది గిరిజనుల ముఖ్య సమస్యలలో ఒకటి. వారు తమ ఉత్పత్తులను వారం వారం జరిగే సంతలకుగాని మార్కెట్లకుగాని మైదాన ప్రాంతాలకుగాని సునాయాసంగా చేర్చలేక పోతున్నారు. రెండవ ప్రణాళికా కాలంలో ప్రారంభించిన రోడ్ల నిర్మాణాన్ని పూర్తిచేయడానికి, నిర్వహించడానికి, తెలంగాణాలో ప్రారంభించిన క్రొత్త రోడ్ల నిర్మాణానికిగాను 1963–64 సంవత్సరానికి రూ. 8.32 లక్షల మొత్తం కేటాయించబడింది. 1964–65 లో రూ. 15·00 లక్షల మొత్తం ఖర్చు పెట్టడానికి ప్రతిపాదింపబడింది.

6. కాఫీ తోటలు:– గిరిజనుల ఆర్థికాభివృద్ధికోసం కాఫీ తోటల పథకం ఉద్దేశించబడింది. కేంద్రం ప్రతిపాదించిన కార్యక్రమం క్రింద ఈ పథకం విశాఖపట్టణం ఏజెన్సీలో రెండవ ప్రణాళికా కాలంలో ప్రారంభించబడింది. కేంద్ర ప్రభుత్వం ఇందుకై పూర్తి గ్రాంటును ఇస్తుంది. ఈ పథకం నిమిత్తం రూ. 3·55 లక్షల మొత్తం ఖర్చు పెట్టబడింది. మూడవ ప్రణాళికా కాలంలో ఈపథకం రాష్ట్ర పథకంగా కొనసాగించబడుతున్నది. 1963–64 లో రూ. 3.50 లక్షల మొత్తం

ఖర్చు పెట్టబడింది. తూర్పు గోదావరి, విశాఖపట్టణం జిల్లాలలోని 300 ఎకరాల్లో కాఫీ తోటలు వేయబడినాయి. మరికొన్ని ప్రాంతాలలో కాఫీ తోటలు వేసే నిమిత్తం 1964-65 లో రూ. 4·50 లక్షల మొత్తం ఖర్చు పెట్టడానికి ప్రతిపాదింపబడింది.

7. నీటి సరఫరా:— గిరిజనుల ప్రాథమిక అవసరాలలో మంచినీటి సరఫరా. సరైన మంచి నీటి సరఫరా సదుపాయాలు లేనందువల్ల వారు కుంటల నుండి వాగులనుండి అనారోగ్యకరమైన నీటిని తెచ్చుకొని త్రాగుతారు. ఏజన్సీ ప్రాంతాలలో 37 బావులను త్రవ్వడంకోసం 1963-64 లో ఒక లక్ష రూపాయలు కేటాయించ బడినాయి. 1964-65 సంవత్సరానికి మూడ ఒక లక్ష రూపాయలను కేటాయించడమైనది. బావి త్రవ్వడానికయ్యే ఖర్చు ఒక్కొక్కచోట ఒక్కొక్క విధంగా వుంటుంది.

8. ప్రజారోగ్యం:— ఏజెన్సీ ప్రాంతాలలో ప్రసూతి సహాయం తగినంతగా లేదు. 5 ప్రసూతి, శిశుసంక్షేమ కేంద్రాలను కొనసాగించే నిమిత్తం 1963-64 సంవత్సరంలో రూ. 0.65 లక్ష కేటాయించబడింది. గిరిజన ప్రాంతాలలో కూడ పంచాయితీ సమితులు ఏర్పాటయినందువల్లను, ప్రసూతి సహాయాన్ని కలిగించేవిషయం సమితుల ప్రాథమిక కార్యక్రమాలలో ఒకటి గనుకనూ 1964-65 లో ఈ పథకం విరమించబడింది.

9. వైద్యసహాయం :— గిరిజన గ్రామాలు చాలా చిన్నవిగా వుంటాయి. అంతేకాకుండా అవి చెదురు మొదురుగా వుంటాయి. ఈ కారణంవల్ల ప్రతిగ్రామంలోను వైద్యాలయాలను ఏర్పాటుచేయడం చాలా కష్టం. 1963-64లో 6 సంచార వైద్యకళాశాలను, 3 కుష్ఠురోగ నివారణకేంద్రాలను ఏర్పాటుచేసే నిమిత్తం రూ. 1·71 లక్షలు కేటాయించబడింది గిరిజనప్రాంతాలలోకూడ పంచాయితీ సమితులు ఏర్పాటయినందువల్లను, వైద్య సౌకర్యాలను కలిగించడం ఈ సమితుల ముఖ్య నిధులలో ఒకటి గనుకనూ 1964-65లో ఈ పథకం రద్దుచేయబడింది.

10. గృహావసతి :— ఆంధ్ర ప్రాంతంలో ఎరుకలు, ఏనాదులు, సుగాలీలు (లేక లంబాడీలు) షెడ్యూలు తెగలుగా ప్రకటింపబడ్డారు. తెలంగాణాప్రాంతంలో ఉన్నట్టి ఈ కులాలవారినికూడ షెడ్యూలు తెగల జాబితాలో చేర్చేవిషయం భారత ప్రభుత్వంవారి పరిశీలనలో వున్నది. ఈ తెగలవారికి గృహావసతి, గ్రామీణ నీటి సరఫరావంటి సౌకర్యాలను కలిగించే నిమిత్తం రెండవ, మూడవ ప్రణాళికలలో ప్రత్యేక కేటాయింపు చేయబడింది. ఆంధ్ర ప్రాంతంలోని ఎరుకలు, ఏనాదులు, సుగాలీల

కోసం 200 యిళ్ళను నిర్మించడానికి, 25 బావులు త్రవ్వడానికిగాను రూ. 1.00 లక్ష 1963-64 సంవత్సరములో కేటాయించబడింది. 1964-65 సంవత్సరానికి చేసిన కేటాయింపు రూ. 1.00 లక్ష.

11. స్వచ్ఛంద సంస్థలకు సహాయం :—స్వచ్ఛంద సంస్థలకు గ్రాంటు-ఇన్-ఎయిడ్‌గా రూ. 1.29 లక్షల మొత్తం రెండవ ప్రణాళిక కాలంలో చెల్లించ బడింది. స్వచ్ఛంద సంస్థలకు సహాయం చేసే నిమిత్తం 1963-64 సంవత్సరంలో రూ. 0.25 లక్ష కేటాయించబడింది. ఈ పథకంవల్ల ఉపయోగం అంతగా లేనందు వల్ల 1964-65 సంవత్సరంలో ఈ పథకం నిలిపివేయబడింది. ఈ పథకానికి కేటా యించిన మొత్తాన్ని కాఫీతోటలు, రోడ్లు మొదలైనటువంటి ప్రయోజనకరమైన పథ కాలకు మళ్ళించడం జరిగింది.

12. ఆంధ్ర మెడ్యూలు కులాల ఆర్థిక, అభివృద్ధి సహకార కార్పొ రేషను, విశాఖపట్టణం :— 1956-57లో ఇది ప్రారంభించబడింది. దీని ప్రధాన కార్యస్థానం విశాఖపట్టణంలో వున్నది. శ్రీకాకుళం, విశాఖపట్టణం, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాలలోని 5,220 చదరపు మైళ్ళ ఏజన్సీ ప్రాంతానికి, 6,00,000 గిరిజనులకు ఈ కార్పొరేషను కార్యకలాపాలు ప్రయోజనం చేకూర్చుతున్నాయి. 1963-64లో ఈ కార్పొరేషను కార్యకలాపాలు తెలం గాణాకు కూడ విస్తరింపబడినాయి. ఈ కార్పొరేషను డైరెక్టర్లలో 11గురు ఆధి కారులు, 5 గురు అనధికారులు వున్నారు. రెవిన్యూబోర్డు ప్రథమ సభ్యుడయిన శ్రీ కె. అనంతరామన్, ఐ. సి. ఎస్. ఈ కార్పొరేషనుకు పదవీత్యాగ చైర్మన్‌గా పనిచేస్తున్నారు. ఈ కార్పొరేషను జనరలు మేనేజరుగా మరొక ఐ. సి. ఎస్. ఆఫీ సరు పని చేస్తున్నారు. ఏజెన్సీ ప్రాంతాలలో ఆర్థికాభివృద్ధిని సాధించడం, గిరిజనుల ఆర్థికస్థాయిని పెంపొందించడం, మైదానప్రాంతాలకు చెందిన వర్తకులు వీరిని ఆర్థిక లాభాలకోసం వినియోగించుకోవడాన్ని అరికట్టడం - సంగ్రహంగా యివి ఈ కార్పొ రేషను ఆశయాలు.

ఆంధ్రప్రాంతంలోని వివిధ కేంద్రాలలో వున్న 10 ప్రాథమిక మార్కెటింగు సంఘాలు ఈ కార్పొరేషనుకు అనుబంధించబడి వున్నాయి. తెలంగాణాలో రెండు ప్రాథమిక మార్కెటింగు సంఘాలు ప్రారంభించబడనున్నాయి. ఈ సంఘాల విధులు ఈ క్రింద తెలుపబడినాయి—

(ఎ) గిరిజనులు సేకరించిన సాధారణ అటవీ ఉత్పత్తులను సరసమైన ధరలకు కొనుగోలుచేయడం.

(బి) గిరిజనుల వ్యవసాయోత్పత్తిని సరసమైన ధరలకు కొనుగోలుచేయడం.

(సి) గిరిజనుల గృహావసర వస్తువులను సబ్సిడైన ధరలకు సరఫరా చేయడం.

ఇంతే కాకుండా కార్పొరేషను మూడురకాల బుణాలను గిరిజనులకు యిస్తుంది. అవేవంటే : (ఎ)వాటామూల ధనం బుణాలు; (బి)ఆత్యవసర బుణాలు; (సి) హామీ బుణాలు.

ఈ కార్పొరేషను తనకార్యకలాపాలను అభివృద్ధి పరచుకోవడానికి, గిడ్డంగులను నిర్మించడానికి గాను 1962-63లో రూ. 4.13 లక్షల మొత్తాన్ని ప్రభుత్వం గ్రాంటు-ఇన్-ఎయిడ్ గా యిచ్చింది.

ఆంధ్ర ప్రాంతంలో ఈ కార్పొరేషను అభివృద్ధి నిమిత్తం 1963-64 లో రూ. 6.50 లక్షల మొత్తం కేటాయించబడింది. 1964-65 సంవత్సరానికిరు. 7.25 లక్షల మొత్తం కేటాయించబడింది. ఈ మొత్తంలో తెలంగాణా ప్రాంతంకోసం కేటాయించిన రూ. 2 38 లక్షల మొత్తంకూడ చేరివుంది.

13. గిరిజనసంస్కృతి పరిశోధన, శిక్షణసంస్థ :—గిరిజన సంస్కృతి పరిశోధన, శిక్షణసంస్థ ఒకటి హైదరాబాదులో 1962-63లో ప్రారంభించబడింది. ఈ పథకానికయ్యే ఖర్చునంతా భారత ప్రభుత్వం భరిస్తున్నది. ఈ సంస్థకోసం 1963-64లో రు. 1.26 లక్షల మొత్తం కేటాయించబడింది. దీని కొనసాగింపు నిమిత్తం 1964-65 సంవత్సరానికి రు. 3.00 లక్షల మొత్తం కేటాయించబడింది. గిరిజన సంస్కృతి పరిశోధన, శిక్షణసంస్థ అవసరమైన సిబ్బందితోను, పరికరాలతోను పనిచేస్తున్నది ఈ సంస్థ యిదివరకే 2 స్వల్పకాలిక కోర్సులలోను, 1 దీర్ఘకాలిక కోర్సులోను శిక్షణనిచ్చింది. దీర్ఘకాలికకోర్సులో ఇప్పుడు రెండవబట్చు శిక్షణపొందుతున్నారు. ఈ సంస్థ ఒక సెమినారును నిర్వహించింది. ప్రసిద్ధులైన ప్రొఫెసర్లు, విద్వాంసులు, ఆంత్రపాలజిస్టులు ఈ సెమినారులో పాల్గొని అమూల్యమైన తమ సూచనలను ఇచ్చారు. రాష్ట్రంలోని గిరిజనప్రజల జీవన పరిస్థితులను అభివృద్ధి చేయడం కోసం ప్రభుత్వానికి కొన్ని పథకాలను సిఫారసు చేయడానికికూడ ఈ సెమినారులో నిర్ణయం తీసుకోబడింది.

పైప్రణాళికా పథకాలుకాక 1963-64లో మామూలు బడ్జెట్రుకింద ఉన్న పథకాలు రూ. 53 221 లక్షల వ్యయంతో గిరిజన ప్రాంతాలలో అమలు జరుగుతున్నాయి. 1964-65 సంవత్సరానికి మామూలు బడ్జెటులో రూ. 45,397 లక్షల మొత్తం కేటాయించబడింది.

షెడ్యూల్‌కులాలు, ఇతర వెనుకబడిన తరగతులు.

మూడవ పంచవర్ష ప్రణాళికాకాలంలో షెడ్యూలు కులాల, ఇతర వెనుకబడిన తరగతుల అభివృద్ధి నిమిత్తం మామూలు బడ్జెటులోచేసిన కేటాయింపుకాక అదనంగా రూ. 205.39 లక్షల మొత్తం కేటాయించబడింది—

ప్రణాళికక్రింద, మామూలు బడ్జెటుక్రింద 1963-64, 1964-65 సంవత్సరాలకుచేసిన కేటాయింపు వివరాలు క్రింద ఇవ్వబడినాయి.

	1963-64	1964-65
ప్రణాళిక	రూ. 35.00 లక్షలు	రూ. 41.42 లక్షలు
మామూలుబడ్జెటు	రూ. 183.43 లక్షలు	రూ. 187.591 లక్షలు

మూడవ పంచవర్ష ప్రణాళికకాలంలో షెడ్యూలు కులాలు, ఇతర వెనుకబడిన తరగతుల అభివృద్ధి నిమిత్తం ఈ క్రింది పథకాలు అమలుపరచబడుతున్నాయి—

1 స్కాలరుషిప్పులు [రెసిడెన్షియలు] :— ఈ పథకంక్రింద విద్యార్థులకు హాస్టలు ఛార్జీలు, భోజనరుసుము, పుస్తకాలు, స్టేషనరీ సామానుల కొనుగోలును గాను ఆర్థిక సహాయం చేయబడుతున్నది. మెట్రిక్యులేషను తరువాత పై చదువులు చదివే విద్యార్థులకు స్కాలరుషిప్పులు మంజూరుచేసే నిమిత్తం అయ్యే ఖర్చులో సుమారు రూ. 20 లక్షలదాకా కేంద్రప్రభుత్వం భరిస్తున్నది.

1963-64 సంవత్సరమునుండి భారతప్రభుత్వంవారు వెనుకబడిన తరగతులకిచ్చే స్కాలరుషిప్పులకు, ఆ స్కాలరుషిప్పులు పొందేవారి ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని మంజూరు చేస్తున్నారు. వెనుకబడిన కులాలకుచెందినవారికి, చెందనివారికి కూడ ఈ ప్రాతిపదికపైనే స్కాలరుషిప్పులు ఇవ్వడం జరుగుతుంది. 1964-65 నుండి రాష్ట్రప్రభుత్వంవారి విధానాన్ని అనుసరించబోతున్నది. కులాలనుబట్టిగాక ఆర్థిక పరిసితినిబట్టి ఈ స్కాలరుషిప్పులు మంజూరుచేయబడతాయి.

ప్రీ-మెట్రిక్ తరగతులలో చదువుకొంటున్న షెడ్యూలు కులాలవారికి, ఇతర వెనుకబడిన తరగతులవారికి స్కాలరుషిప్పులు మంజూరుచేసేనిమిత్తం ఏటా మామూలు బడ్జెటులోచేసే రూ. 28 లక్షల కేటాయింపుకాక మూడవ పంచవర్ష ప్రణాళికలో రాష్ట్రప్రణాళికక్రింద అదనంగా మరో రూ. 65.51 లక్షల కేటాయింపు చేయబడింది.

స్కాలరుషిప్పులు మంజూరుచేసే నిమిత్తం 1963-64లో ప్రణాళిక బడ్జెటు క్రింద రూ. 9.00 లక్షలు, మామూలు బడ్జెటుక్రింద రూ. 28.72 లక్షలు కేటా

యించబడినాయి. ఇవి కాక, భారత ప్రభుత్వంవారు రు. 20.45 లక్షల మొత్తం 1963-64లో కేటాయించారు. ఈ మొత్తాలన్నీ పూర్తిగా వినియోగించబడినాయి. షెడ్యూలుకులాలవారికి, మతం మారిన హరిజనులకు, ఇతర వెనుకబడిన తరగతులకు చెందినవారికి 1963-64లో 13,277 ప్రీ-మెట్రిక్, పోస్టు మెట్రిక్ స్కాలరుషిప్పులు ప్రణాళిక కేటాయింపులోనుండి, మామూలు కేటాయింపులోనుండి మంజూరు చేయబడినాయి.

1964-65 లో రూ. 14.22 లక్షల అంచనా ఖర్చుతో 7,100 ప్రీ మెట్రిక్ స్కాలరుషిప్పులను ప్రణాళిక బడ్జెటుక్రింద మంజూరు చేయడానికి ప్రతిపాదింప బడింది. ఇది కాక రూ. 31.481 లక్షల మొత్తం షెడ్యూలు కులాలవారికి, ఇతర వెనుకబడిన తరగతులవారికి, హరిజన క్రైస్తవులకు రెసిడెన్షియల్ స్కాలరుషిప్పులు మంజూరుచేసే నిమిత్తం మామూలుగా బడ్జెటుక్రింద 1964-65 సంవత్సరానికి కేటాయించబడింది. అన్ని స్కాలరుషిప్పులను మంజూరుచేసే అధికారాన్ని 1963-64లో ప్రభుత్వం కలెక్టర్ల కిచ్చింది. ఇందుకవసరమయ్యే మొత్తాన్ని జిల్లాలను పంపిణీ చేయడం జరిగింది. అయితే జంటనగరాల్లో చదువుకొంటున్న విద్యార్థులకుమాత్రం సాంఘిక, సంక్షేమశాఖ డైరెక్టరు స్కాలరుషిప్పులను మంజూరుచేస్తారు. రాష్ట్రం వెలుపలఉన్న విద్యా సంస్థలలో చదువుకొంటున్న విద్యార్థులకు స్కాలరుషిప్పులను ఆ విద్యార్థులు ఏ జిల్లాకు చెందినవారో ఆయా జిల్లా కలెక్టర్లు మంజూరు చేస్తారు. 1964-65లో పోస్టు-మెట్రిక్యులేషను స్కాలరుషిప్పుల నిమిత్తం రూ. 20.45 లక్షలను భారతప్రభుత్వం మంజూరు చేస్తుందని ఆశించబడుతున్నది. 1964-65 నుండి రాష్ట్రప్రభుత్వ స్కాలరుషిప్పుల మాదిరిగానే భారతప్రభుత్వ స్కాలరుషిప్పులనుకూడ మంజూరుచేసే అధికారాన్ని కలెక్టర్ల కివ్వడానికి ప్రభుత్వం నిశ్చయించింది.

2. స్కాలరుషిప్పులు (నాన్ రెసిడెన్షియలు) :— ఈ పథకం క్రింద షెడ్యూలు కులాలకు వెనుకబడిన తరగతులకు చెందిన విద్యార్థులకు స్పెషలు ఫీజు, పుస్తకాలు, స్టేషనరీ సామానులుగాను ఆర్థికసహాయం చేయబడుతుంది.

షెడ్యూలు కులాలు, షెడ్యూలు తెగలు, ఇతర వెనుకబడిన తరగతులకు చెందిన విద్యార్థులకు నాన్-రెసిడెన్షియలు స్కాలరుషిప్పులు మంజూరుచేసే నిమిత్తం మూడవ పంచవర్ష ప్రణాళికలలో రూ. 33.93 లక్షల మొత్తం కేటాయించబడింది. ఈ ప్రణాళిక కేటాయింపుకాక ఏటా రూ. 20 లక్షల మొత్తం మామూలు బడ్జెటులో కేటాయించడం జరుగుతున్నది.

ప్రణాళికక్రింద రూ. 3.20 లక్షల ఖర్చుతోను, మామూలు బడ్జెటు క్రింద రూ. 22.94 లక్షల ఖర్చుతోను 1963-64లో నాన్-రెసిడెన్షియల్ స్కాలరు

షిప్పులు ఆర్హులైన విద్యార్థులకు మంజూరుచేయబడినాయి. 1964-65లో ప్రణాళిక ఖర్చు క్రింద రూ. 3·20 లక్షల ఖర్చుతోను, మామూలు బడ్జెటుక్రింద రు.22·94 లక్షల కేటాయింపుతోను నాన్-రెసిడెన్షియల్ స్కాలరుషిప్పులను షెడ్యూలు కులాలవారికి, వెనుకబడిన తరగతులవారికి, హరిజన క్రైస్తవులకు మంజూరుచేయడానికి ప్రతిపాదించబడింది. జిల్లా పరిషత్తులకు బదిలీచేసిన పథకములో ఇదికూడ ఒకటి. మెట్రిక్యులేషను తరగతివరకు ఈ స్కాలరుషిప్పులు జిల్లా పరిషత్తులే మంజూరు చేస్తాయి.

3. ప్రభుత్వ హాస్టల్లు :— మూడవ ప్రణాళికా కాలానికి ఈ పద్దుక్రింద రూ. 41·66 లక్షల మొత్తం కేటాయించబడింది. 1963-64లో క్రొత్తగా 20 హాస్టల్లు ప్రారంభించబడ్డాయి. దీంతో మొత్తం హాస్టల్ల సంఖ్య 123 అయింది. 1963-64 సంవత్సరానికి ప్రణాళిక బడ్జెటుక్రింద రూ. 5·50 లక్షల మొత్తం, మామూలు బడ్జెటుక్రింద రూ. 11.805 లక్షల మొత్తం కేటాయించడం జరిగింది.

షెడ్యూలు కులాలు, షెడ్యూలు తెగలు, ఇతర వెనుకబడిన తరగతులవారికోసం మాత్రమే ఈ హాస్టల్లు ఉద్దేశించబడినాయి. షెడ్యూలు కులాలవారి హాస్టళ్ళలో నూటికి 10 మందిచొప్పున యితర వెనుకబడిన తరగతులవారు చేర్చుకోబడతారు. అదే విధంగా యితర వెనుకబడిన తరగతులవారి హాస్టళ్ళలో నూటికి 10 మందిచొప్పున షెడ్యూలుకులాలవారు చేర్చుకోబడతారు. ఇప్పుడు యీ హాస్టల్లు జిల్లాపరిషత్తుల నియంత్రణక్రింద వున్నాయి. క్రొత్తగా 45 హాస్టళ్ళను ప్రారంభించడానికిఇదివరకే ప్రారంభించిన హాస్టళ్ళ నిర్వహణకుగాను 1964-65 సంవత్సరానికి ప్రణాళిక క్రింద రూ. 12·40 లక్షల మొత్తం, మామూలు బడ్జెటుక్రింద రూ. 11.805 లక్షలమొత్తం కేటాయించబడ్డాయి.

4. సబ్సిడీ ఇవ్వబడే హాస్టల్లు :— ప్రయివేటు వ్యక్తులు, వీజన్సీలు యీ హాస్టళ్ళను నిర్వహిస్తున్నారు. ఒక్కొక్క బోర్డరుకు నెలకు రూ. 15 చొప్పున 10 నెలలపాటు యీ హాస్టళ్ళకు సబ్సిడీ యివ్వబడుతుంది. మూడవ పంచవర్ష ప్రణాళిక నిమిత్తం రూ. 45·14 లక్షల మొత్తం కేటాయించబడింది. ప్రస్తుతం 888 సబ్సిడీ బోర్డింగ్ హాస్టళ్ళు పని చేస్తున్నాయి. మూడవ ప్రణాళిక నిమిత్తం చేసిన ఒకకోటి రూపాయల మామూలు కేటాయింపుకాక అదనంగా పై కేటాయింపు చేయబడింది.

1963-64లో 5,000 మంది బోర్డర్లకు ప్రణాళికక్రింద రూ. 7·50 లక్షల ఖర్చుతో సబ్సిడీ మంజూరు చేయబడింది. మామూలు కేటాయింపు రూ. 28.48 లక్షలుకాక అదనంగా పై కేటాయింపు చేయబడింది.

1964-65లో 5,000 మంది బోర్డర్లకు సబ్సిడీ మంజూరుచేసే నిమిత్తం షెడ్యూల్సు కులాలవారికి, వెనుకబడిన తరగతులవారికోసం మామూలు బడ్జెటు క్రింద చేసిన రూ. 23.48 లక్షల కేటాయింపుకాక అదనంగా మరో రూ 7.50 లక్షల మొత్తం ప్రణాళిక బడ్జెటుక్రింద కేటాయించబడింది.

5. సాంఘిక సంక్షేమ పాఠశాలలు :— ఆంధ్రప్రాంతంలో షెడ్యూల్సు తెగలవారికోసం ప్రత్యేకంగా 536 సాంఘిక సంక్షేమ పాఠశాలలు వున్నాయి. వీటిలో పశ్చిమ గోదావరి జిల్లా అనాతవరంలో ఒక మాధ్యమిక పాఠశాల, నెల్లూరు జిల్లా కొరిమెర్లలో మూడు ఉన్నత పాఠశాలలు, కృష్ణాజిల్లాలో రెండు ఉన్నత పాఠశాలల నిర్వహణకోసం 1963-64లో రూ. 13.32 లక్షల మొత్తం ఖర్చుపెట్టబడింది. సాంఘిక సంక్షేమ ప్రాథమిక పాఠశాలలలో చదివే షెడ్యూల్సు తెగల విద్యార్థులకు మధ్యాహ్న భోజనవసతి ఏర్పాటు చేయడానికి రూ. 8.70 లక్షల మొత్తం ఖర్చుచేయబడింది. 1964-65లోకూడా అంతే మొత్తం కేటాయించబడింది. 1960-61, 1962-63 సంవత్సరాలలో సాంఘిక సంక్షేమ పాఠశాలలన్నిటినీ జిల్లా పరిషత్తులు, పంచాయతీ సమితుల నియంత్రణ క్రిందికి బదిలీ చేయడం జరిగింది

6. ఆర్థిక అభ్యున్నతి :—షెడ్యూల్సు కులాలవారికి సాంకేతిక శిక్షణనిచ్చి వారు తమ జీవనోపాధిని సంపాదించుకొనేట్లు చేసే నిమిత్తం వడ్రంగం, దుస్తుల తయారీ, బుట్టల తయారీ, తోళ్లపని, చర్మవస్తువుల తయారీ మొదలైన వృత్తులలో వారికి శిక్షణ యివ్వడానికిగాను శిక్షణ-ఉత్పత్తి కేంద్రాలు ఏర్పాటు చేయబడ్డాయి. ఇటువంటి శిక్షణ కేంద్రాలు ప్రస్తుతం 22 వున్నాయి. ఈ కేంద్రాలను కొనసాగించే నిమిత్తం 1963-64 సంవత్సరంలో రూ. 3.92 లక్షల మొత్తం ఖర్చు పెట్టబడింది. 1964-65 సంవత్సరానికి రూ. 4.10 లక్షల మొత్తం కేటాయించబడింది.

ప్రతి కేంద్రంలో సగటున 12 మంది విద్యార్థులున్నారు. శిక్షణ పొందే వారికి నెలకు రూ. 20 నుండి రూ. 30 వరకు స్టయిఫండు ఇవ్వబడుతున్నది. ఒక సంవత్సరం పాటు శిక్షణ ఇవ్వబడుతుంది. శిక్షణ పూర్తి అయిన మీదట, శిక్షణపొందిన ప్రతి వ్యక్తికీ రూ. 100లు విలువచేసే ముడి పదార్థాలు, పరికరాలు ఉచితంగా సరఫరా చేయబడతాయి. 1964-65 సంవత్సరానికిగాను మామూలు బడ్జెటుక్రింద రు. 4.10 లక్షల మొత్తం కేటాయింపు చేయబడింది.

7. మంచినీటిబావులు :—ప్రణాళిక క్రింద 1123 మంచినీటి బావులు త్రవ్వడానికిగాను రూ. 21.05 లక్షల మొత్తం, మూడవ ప్రణాళికలో ఖర్చుపెట్ట

ప్రతిపాదింపబడింది. మామూలు బడ్జెటుక్రింద రూ. 19.85 లక్షల మొత్తాన్ని మూడవ ప్రణాళికలో ఖర్చు పెట్టడానికికూడ ప్రతిపాదింపబడింది.

1963-64 సంవత్సరంలో మామూలు బడ్జెటుక్రింద కేటాయించబడిన రు 3.97 లక్షల మొత్తంకాక అదనంగా రూ. 4.00 లక్షల ఖర్చుతో 200 బావుల వరకు త్రవ్వబడినాయి. ప్రణాళికక్రింద ఇంకా 200 బావులు త్రవ్వే నిమిత్తం మామూలు బడ్జెటుక్రింద కేటాయించిన రూ. 3 97 లక్షలు కాక అదనంగా మరో రూ. 4 00 లక్షలు 1964-65లో ఖర్చుచేయడానికి సంకల్పించబడింది.

8. గృహవసతి :—పూర్తిగా భారత ప్రభుత్వంవారు ఆర్థిక సహాయం చేసే కేంద్ర ప్రతిపాదిక పథకాలక్రింద మూడవ పంచవర్ష ప్రణాళికా కాలంలో రూ. 19.38 లక్షల అంచనా ఖర్చుతో వీధులూడ్చేవారికి, పాకీ పనివారికి మాత్రం ఇండ్లను నిర్మించడానికి తలపెట్టబడింది.

1963-64 లగాయతు ఈ పనిని మునిసిపలు పరిపాలన డైరెక్టరు చూస్తున్నారు.

9. ఇండ్లస్థలాలు :ఈ పథకంక్రింద, ఒక్కొక్క కుటుంబానికి 5 సెంట్లు చొప్పున బీద హరిజనులకు ఉచితంగా ఇండ్ల స్థలాలు ఇవ్వబడుతున్నాయి. వెనుకబడిన తరగతులవారి విషయంలో ఇండ్ల స్థలాల సేకరణకుగాను ఎట్టి కేటాయింపు చేయబడలేదు. అయితే వారికోసం ఇండ్ల స్థలాలను సేకరించిన సందర్భాలలో మాత్రం ఆవసరాలనుబట్టి ప్రభుత్వం రాష్ట్రనిధులనుంచి విరాళాలు ఇచ్చింది. అయినప్పటికీ హరిజనులను ఇండ్ల స్థలాల పథకంలో వెనుకబడినతరగతుల వారికిగాను 10 శాతం ఇండ్ల స్థలాలు ప్రత్యేకించబడినాయి.

ఇండ్ల స్థలాల సేకరణకుగాను మామూలు బడ్జెటు క్రింద 1963-64 లో రూ. 6.96 లక్షలును, ప్రణాళిక క్రింద రూ. 5.70 లక్షలును కేటాయించబడ్డాయి. ఇదివరకు కేటాయించిన మొత్తాలు చాలా తక్కువగా వుండి అవసరాలకు సరిపోనందువల్ల 1964-65 లో ప్రణాళిక క్రింద ఎట్టి మొత్తం కూడా కేటాయించబడలేదు. అయినప్పటికి మామూలు బడ్జెటు క్రింద రూ. 20 లక్షలు కేటాయించడం జరిగింది.

వీధులూడ్చేవారు, పాకివారికిని, ఆసరికుభ్రమైన వృత్తుల్లో పనిచేసే నైపుణ్యాలు లేనివారికిని, భూమిలేని కూలీలకును ఇండ్ల స్థలాలు సేకరించే నిమిత్తం కేంద్ర ప్రతిపాదిత పథకం క్రింద మూడవ పంచవర్ష ప్రణాళికలో రూ. 18.72 లక్షలు కేటాయింపు చేయబడింది. ఆ పథకం క్రింద 1963-64 లో రూ. 1.74 లక్షల మొత్తం కేటాయించబడింది. 1964-65 సంవత్సరానికి రూ. 1.74 లక్షల మొత్తాన్ని కేటాయించడానికి ప్రతిపాదింపబడింది.

షెడ్యూలు తెగలు, షెడ్యూలుజాతులవారికి ప్రయోజనంచేకూర్చే నిమిత్తం ఇతోధికమైన కేటాయింపులతో పథకాలను కొనసాగించే సంకల్పంతో నాలుగవ ప్రణాళిక ముసాయిదా తయారుచేయబడింది. షెడ్యూలుకులాలకు చెందిన మేధావులైన విద్యార్థులను ప్రోత్సహించే ఉద్దేశంతో మెరిట్ బోనసు అనే ఒక క్రొత్త పథకాన్ని అమలుపరచడానికి తల పెట్టబడింది.

10. పని పరిస్థితులను మెరుగుపర్చటం:—వీధుబాడ్చేవారు, పాకీపని వారుచాలవలకు హరిజనులే. వీరి పని పరిస్థితులను మెరుగుపరచేనిమిత్తం భారత్రప్రభుత్వం వారు మూడంప్రణాళికలో రూ. 22.74 లక్షల మొత్తాన్ని కేటాయించారు. మల మూత్రాలను మోసుకపోయే పద్ధతిని తొలగించే నిమిత్తం మునిసిపాలిటీలకు సహాయపడటానికి, మల్కానీ కమిటీ నివేదికలోని సిఫారసులను అమలుపరచడానికి ఈ మొత్తం ఖర్చుపెట్టబడుతుంది. మల్కానీ కమిటీవారి నివేదికలో పాకీపనివారి పనిపరిస్థితులను మెరుగుపరిచేవిషయం సంపూర్ణంగా విశదీకరించబడింది. ఈ పనిని మునిసిపల్ పరిపాలన డైరెక్టరు చూస్తున్నారు. 1963–64 లో రూ. 5.00 లక్షలు కేటాయించబడగా 1964-65 లో రూ. 6.27 లక్షల మొత్తం కేటాయించబడింది.

11. మధ్యాహ్న భోజన వసతి:— ఈ పథకం క్రింద, ప్రాథమిక పాఠశాలలో చదివే షెడ్యూలు తెగల విద్యార్థులకు సాంఘిక సంక్షేమశాఖ మధ్యాహ్న భోజన వసతి ఏర్పాటుచేస్తున్నది. ఒక్కొక్క విద్యార్థికి 16 నయాపైసల చొప్పున మధ్యాహ్న భోజనాలకోసం ఖర్చుచేయబడుతున్నది.

1963-64 సంవత్సరంలో మామూలు బడ్జెటుక్రింద రూ. 7.96 లక్షల అంచనా ఖర్చుతో 22,330 మంది షెడ్యూలు తెగలబాలురకు మధ్యాహ్న భోజనాలు ఏర్పాటు చేయబడ్డాయి. 1964–65 లో కూడ 22,330 మంది విద్యార్థులకు మధ్యాహ్న భోజనాలు ఏర్పాటుచేసేనిమిత్తం మామూలు బడ్జెటుక్రింద రూ. 7.96 లక్షల మొత్తం కేటాయించబడింది. ఈ పద్దుక్రింద ప్రణాళికా కేటాయింపు చేయబడలేదు.

విముక్త జాతులు

విముక్త జాతులవారికోసం ప్రత్యేక పాఠశాలలను ప్రారంభించడానికి, ఇండ్లు నిర్మించడానికి, బావులను త్రవ్వడానికి కాడెద్దులు, నాగళ్లు, బండ్లను సరఫరా చేయడానికిగాను కేంద్ర ప్రతిపాదిత పథకాలక్రింద రూ. 25.70 లక్షల మొత్తం కేటాయించబడింది. 1963-64 సంవత్సరానికి రూ. 5 65 లక్షలు కేటాయించడం జరిగింది. 1964-65 లో రూ. 6.43 లక్షలు కేటాయింపు ప్రతిపాదింపబడింది. ఇంతే కాక 1963-64 లో రూ. 2.48 లక్షల మొత్తం ఆదనంగా ఖర్చుచేయబడింది.

1964-65 లో రూ. 2·65 లక్షల మొత్తం కేటాయించబడింది. ఇందులో బోర్డింగు గ్రాంటులకు 30,000 లు. స్కాలరు షిప్పులకు రూ. 56,000 లు, బూవులు త్రవ్వడానికి రూ. 5,000 లు ఖర్చుచేయు బడతాయి. మిగతా మొత్తం తెలంగాణా ప్రాంతంలోని విముక్తజాతుల పాఠశాలలకు, గుంటూరు, నెల్లూరు, కర్నూలు, చిత్తూరు జిల్లాలలోని విముక్త జాతుల స్త్రీ సంక్షేమ కేంద్రాలకు, మధ్యాహ్న భోజనాల ఏర్పాటుకుగాను ఖర్చుపెట్టడం జరుగుతుంది.

షెడ్యూల్సు తెగలు, షెడ్యూల్సు కులాలు, వెనుకబడిన తరగతులవారికి ఇచ్చిన ప్రత్యేక సౌకర్యాలు

పైన తెలిపిన సదుపాయాలేకాక షెడ్యూలు కులాలు, షెడ్యూలు తెగలు, ఇతర వెనుకబడిన తరగతులవారికి విద్య, ప్రభుత్వోద్యోగాల రిజర్వేషను మొదలైన వాటి విషయంలో మామూలుగా ఇవ్వబడే సౌకర్యాలన్నీ యథాప్రకారం కొనసాగించ బడుతున్నాయి. సాంఘిక, సంక్షేమశాఖ అనుసరిస్తున్న ఇతర వెనుకబడిన వర్గాల జాబితాను 1—4—64 నుండి రద్దుచేస్తూ ఉత్తరువు లివ్వబడినాయి. ఆ ఉత్తరువుల ప్రకారం, కుల మత ప్రసక్తి లేకుండా సాలీనా రూ. 1,500 ల కంటే తక్కువ ఆదాయం గల కుటుంబాలకు ఈ ప్రయోజనాలు వర్తింప జేయబడతాయి.

సాంఘిక, నైతిక పునరుద్ధరణ

హైదరాబాదు, గుంటూరు, రాజమండ్రి, ఖమ్మం, అనంతపురాలలో పురుషులకు గాను ఐదు రాష్ట్ర అనంతర రక్షణ గృహాలు ఉన్నాయి. విశాఖపట్నం, కర్నూలు, మహబూబ్‌నగరు, సంగారెడ్డి మొదలైన చోట్లవున్న జిల్లా ఆశ్రయ కేంద్రాలను రద్దు చేసి ప్రణాళిక క్రింద రాజమండ్రిలో ఒక రాష్ట్ర అనంతర రక్షణ గృహం ప్రారంభించబడింది. హైదరాబాదు, రాజమండ్రిలలో ఉన్న అనంతర రక్షణ గృహాలలో సంస్కరణ కార్యక్రమం అమలుజరుగుతున్నది. మిగత వాటిలో ఈ కార్యక్రమం అమలుజరుగుతున్నది. మిగత వాటిలో ఈ కార్యక్రమంలేదు. భిక్షుకచట్టం లేనందువల్ల వరంగల్లులోని బిక్షుక గృహంవల్ల ప్రయోజనమంతగా వుండదని దానిని మూసివేయడం జరిగింది. ఈ మొత్తాన్ని ప్రయోజనకరమైన మరొక పథకం నిమిత్తం ఖర్చు పెట్టడానికి ప్రతిపాదింపబడింది. హైదరాబాదులో వున్న రెండు ప్రణాళికేతర బిక్షుక గృహాలలో ఒకటి జంటనగరాల్లో బిక్షుకచట్టం అమలులోకి వచ్చిన ఫలితంగా బడ్జెటు కేటాయింపుతో సహా 1-10-1963 తేదినుంచి మునిసిపల్ కార్పొరేషను వారికి అప్పగించబడింది. రెండవ బిక్షుకగృహాన్నికూడ బడ్జెటు కేటాయింపుతో సహా 1-6-1964 తేదీనుంచి మునిసిపల్ కార్పొరేషను నియంత్రణ క్రిందికి బదిలీ చేయడానికి ఉత్తరువులు ఇవ్వబడినాయి. ఈ శాఖ ఆర్థిక సహాయంతో బాయిస్

క్లబ్బు ఒకటి హైదరాబాదులో పోలీసు శాఖవారి నియంత్రణ క్రింద పని చేస్తున్నది. ఈ రెండు భిక్షుక గృహాలకు, బాయిస్ క్లబ్బుకు కావలసిన మొత్తాన్ని సెం. XXVII డిమాండు క్రింద ప్రతిపాదించడమైనది.

హైదరాబాదు, గుంటూరు, ఖమ్మం, అనంతపురాలలో పురుషులకోసం ఏర్పాటు చేసిన రాష్ట్రీ అనంతర రక్షణ గృహాలకు హైదరాబాదులోని బాయిస్ క్లబ్బు, భిక్షుక గృహాలకు అయ్యే ఖర్చు మామూలు బడ్జెటునుంచి కేటాయించబడుతున్నది. కొగా రాజమండ్రిలోని రాష్ట్రీ అనంతర రక్షణ గృహానికి అయ్యే ఖర్చు, వరంగల్లులోవుండే భిక్షుక గృహాన్ని తీసివేసేవరకు దానికి అయిన ఖర్చు ప్రణాళిక బడ్జెటునుంచి కేటాయింపు చేయబడింది.

రాష్ట్రీ అనంతర రక్షణ గృహాలు, భిక్షుక గృహాలకు కేటాయించిన మొత్తాలు ఈ క్రింద తెలుపబడ్డాయి.

	1963-64 మామూలు బడ్జెటు	1964-65 మామూలు బడ్జెటు
పురుషులకు రాష్ట్రీ అనంతర	రూ.	రూ.
రక్షణ గృహాలు	1,81,500	1,52,000
	ప్ర ణా ళి క	
పురుషులకు రాష్ట్రీ అనంతర		
రక్షణ గృహాలు	34,000	34,000
భిక్షుక గృహాలు	66,000	66,000

ముఖ్యమైన పథకాల నిమిత్తం అయిన ఖర్చు వివరాలు అనుబంధంలో ఇవ్వబడినాయి.

ప్రభుత్వ హాస్టళ్ళు, సబ్సిడీ పొందిన హాస్టళ్ళ సంఖ్య, ఖర్చుపెట్టిన మొత్తం, ప్రయోజనం పొందిన బోర్డర్ల సంఖ్య తెలుపు వివరణ –1060-61 నుండి వివరములు తెలుపబడినవి.

ప్రభుత్వ హాస్టళ్ళు

	ప్రభుత్వ హాస్టళ్ళ సంఖ్య	ఖర్చు పెట్టిన మొత్తం	ప్రయోజనం పొందిన బోర్డర్ల సంఖ్య
	(1)	(2)	(3)
1960–61		రూ.	
ఆంధ్ర	50	6,91,000	2,801
తెలంగాణ	28	3,07,000	1,876
	78	9,98,000	4,677
1961–62			
ఆంధ్ర	62	8,21,006	2,946
తెలంగాణ	34	4,92,019	2,085
	96	13,13,025	5,031
1962–63			
ఆంధ్ర	65	8,52,843	3,136
తెలంగాణ	38	5,56,599	2,205
	103	14,09,442	5,341
1963–64			
ఆంధ్ర	75	10,11,100	3,436
తెలంగాణ	50	5,61,400	2,555
	125	15,72,500	5,991

సబ్సిడీ పొందిన హాస్టళ్ళు

	(1)	(2)	(3)
1960–61			
ఆంధ్ర	416	16,79,400	11,196
తెలంగాణ	78	3,88,900	2,593
	494	20,68,300	13,789
1961–62			
ఆంధ్ర	575	23,20,000	15,407
తెలంగాణ	101	5,07,500	3,383
	676	28,27,500	18,790
		(అదనంగా చేసిన కేటాయింపు ఇందులో చేరివున్నది)	
1962–63			
ఆంధ్ర	646	37,01,650	24,677
తెలంగాణ	136	6,82,950	4,553
	782	43,84,600	29,230
		(అదనంగా చేసిన కేటాయింపు ఇందులో చేరివున్నది)	
1963–64			
ఆంధ్ర	738	24,29,500	16,197
తెలంగాణ	150	7,06,500	4,710
	888	31,36,000	20,907
		(అదనముగా కోరబడిన కేటాయింపు ఇందులో చేర్చబడలేదు)	

1959-60 నుండి మంజూరైన భారత ప్రభుత్వ స్కాలరుషిప్పులను గురించి తెలుపు వివరణ.

పథకం	మంజూరైన దరఖాస్తుల సంఖ్య	ఖర్చు
	1959-60	రూ.
షెడ్యూలు కులాలు	1,815	8,73,143
షెడ్యూలు తెగలు	93	44,512
ఇతర వెనుకబడిన వర్గాలు	1,955	12,86,986
	3,863	21,04,644
	1960-61	
షెడ్యూలు కులాలు	2,209	10,97,977
షెడ్యూలు తెగలు	122	56,652
ఇతర వెనుకబడిన తరగతులు	1,793	13,30,866
	4,124	24,85,495
	1961-62	
షెడ్యూలు కులాలు	2,574	13,12,120
షెడ్యూలు తెగలు	144	79,613
ఇతర వెనుకబడిన వర్గాలు	1,772	13,24,532
	4,490	27,16,265
	1962-63	
షెడ్యూలు కులాలు	3,474	17,10,913
షెడ్యూలు తెగలు	185	1,09,826
ఇతర వెనుకబడిన వర్గాలు	1,727	13,70,296
	5,386	32,10,453
	1963-64	

	(ఇంతవరకు మంజూరైనవి)	
మెడ్యూలు పలాలు	3,031	15,94,232
మెడ్యూలు తెగలు	176	1,02,128
ఇతర వెనుకబడిన వర్గాలు	1,799	13,29,800
	5,006	30,26,160

స్త్రీ సంక్షేమ శాఖ

స్త్రీ సంక్షేమ శాఖ కార్య కలాపాలు ముఖ్యంగా— స్త్రీలకు, పిల్లలకు విద్యా బోధన సౌకర్యాలు కల్పించడం, వారి నైతికస్థాయి దిగజారిపోకుండా నివారించడం, వారికి రక్షణ కల్పించడం, పునరావాస సదుపాయాలు సమకూర్చడం—అనే నాలుగు విధాలుగా ఉంటాయి—

కొన్ని స్త్రీ సంక్షేమ సంస్థల విషయంలోచేసిన ఈ క్రింది కేటాయింపులు నెం. XXVII డిమాండు క్రింద చేర్చబడ్డాయి—

ప్రణాళిక బడ్జెటు :—రాష్ట్ర అనంతర రక్షణ గృహాలు–

స్త్రీలకు ... రూ. 1,26,000 లు.

మామూలు బడ్జెటు :

(1) సాంఘిక సంక్షేమ సలహామండలికి గ్రాంట్లు రూ. 31,700 లు.

(2) సాంఘిక సంక్షేమ శాఖలు, ఏజన్సీప్రాంతాలలో రెఫ్రషరు కోర్సు ... ... రూ. 1,28,900 లు.

(3) రోగులకు, అవిటివారికి సాంఘిక సహాయం ... రూ. 5,000 లు.

(4) రాష్ట్ర అనంతర రక్షణ గృహాలు – స్త్రీలకు ... రూ. 3,71,200 లు.
(శిక్షణ–ఉత్పత్తికేంద్రాలు కలుపుకొని)

(5) జిల్లా ఆశ్రయ కేంద్రాలు – స్త్రీలకు ... రూ. 52,100 లు.

స్త్రీ సంక్షేమ శాఖ అమలుపరచిన ముఖ్యమైన పథకాలను గురించి ఈ క్రింద వివరింపబడినది—

1. రాష్ట్రీఅనంతర రక్షణ గృహాలు :—సాంఘిక, నైతిక పునరుద్ధరణ కార్యక్రమంక్రింద రెండవ పంచవర్ష ప్రణాళికా కాలంలో అనంతర రక్షణ గృహాలను నెలకొల్పడం జరిగింది. నైతిక పతనంచెంది తమంతతామే ప్రభుత్వ రక్షణం పొందగోరే స్త్రీలు చేరేనిమిత్తం ఇవి ఉద్దేశింపబడ్డాయి. ఇటువంటి కేంద్రాలు రాష్ట్రంలో నాలుగు ఉన్నాయి. రాజమండ్రి, కర్నూలు, మహబూబు నగరు, హైదరాబాదులో ఇవి నెలకొల్పబడ్డాయి. ఈ కేంద్రాలద్వారా ఇంతవరకు పునరావాసం కల్పించబడిన స్త్రీల సంఖ్య 519. ఈ కేంద్రాలకోసం 1964–65 సంవత్సరానికి రు. 4.97 లక్షల మొత్తం కేటాయించబడింది.

2. ఆంధ్రప్రదేశ రాష్ట్ర సాంఘిక సంక్షేమ సలహామండలి :— స్త్రీలు, పిల్లల సంక్షేమానికి పాటుపడుతున్న అనధికార సంస్థలు గ్రాంటు ఇన్-ఎయిడ్ కోసం పెట్టుకొనే దరఖాస్తులను పరిశీలించి కేంద్రసాంఘిక సంక్షేమమండలి వారి మంజూరు నిమిత్తం వాటిని సిఫారసు చేయడం ఆంధ్రప్రదేశ రాష్ట్ర సాంఘిక సంక్షేమ సలహా మండలివారి కర్తవ్యం. రాష్ట్ర సాంఘిక సంక్షేమ సలహామండలి పిబ్బందికి అయ్యే ఖర్చులో సగం రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తుంది. ఇందు నిమిత్తం 1964–65 బజ్జెటులో రూ. 31,700 ల మొత్తం కేటాయించబడింది.

3. సాంఘిక సంక్షేమ శాఖలు; ఏజన్సీ ప్రాంతాలలో రెక్రియేషను కోర్సు :— గిరిజన స్త్రీలు, పిల్లల సంక్షేమంకోసం స్త్రీ సంక్షేమశాఖలు ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాల్లోని ఏజన్సీ ప్రాంతాల్లో ప్రారంభించబడ్డాయి. ఈ శాఖల లోని ఫీల్డు సిబ్బందికి రెక్రియేషను కోర్సుకూడ ఏర్పాటు చేయబడింది. 1964–65 బజ్జెటులో ఇందునిమిత్తం 1,28,900ల మొత్తం కేటాయించబడింది.

4. ఏజన్సీప్రాంపాలలోని రోగులకు, అవిటివారికి సహాయం :— ప్రస్తుతి కాలంలోను, ఆ తరువాతను పాత్రులైన గిరిజన స్త్రీలకు సహాయం ఇవ్వబడు తున్నది. దిక్కు-లేనివారు, రోగులు,అవిటివారుకూడ యీ పథకంవల్ల లాభం పొందు తున్నారు. 1964–65 సంవత్సరానికి రూ. 0.05 లక్ష కేటాయించబడింది.

5. జిల్లా ఆశ్రయ కేంద్రాలు :—సాంఘిక, నైతిక పునరుద్ధరణ కార్య క్రమం క్రింద రెండవ పంచవర్ష ప్రణాళికా కాలంలో నాలుగు జిల్లా ఆశ్రయ కేంద్రాలు ప్రారంభించబడ్డాయి. విశాఖపట్టణం, ఏలూరు, విజయవాడ, సంగారెడ్డి లలో ఈ కేంద్రాలు ఉన్నాయి. నైతిక పతనం చెంది నైతిక ప్రమాదాలకు గురవు తుండి పునరావాసానికి ప్రభుత్వ సహాయం కావలసివున్న స్త్రీలు కొద్దికాలంపాటు ప్రభుత్వ రక్షణలో ఉండేందుకు యీ ఆశ్రయ కేంద్రాలు ఉద్దేశించబడ్డాయి. మూడు రోజుల నుంచి మూడు నెలల దాకా యీ కేంద్రాలలో వీరు ఉంచబడతారు. లోగాఆ వారికి పునరావాసం కల్పించబడకపోయినట్లయితే వారిని రాష్ట్ర అనంతర రక్షణ గృహా లకు మార్చడం జరుగుతుంది. ఈ ఆశ్రయ కేంద్రాల నిమిత్తం 1964–65 సంవత్స రానికి రూ. 52,100ల మొత్తం కేటాయించబడింది.

నెం. XXVII డిమాండులో చేర్చబడని ఇతర సంస్థల, పథకాలు వివరాలు కూడ ఈ క్రింద ఇవ్వబడ్డాయి—

1. సర్వీసు హోములు :— జీవనోపాధిలేని అనాథలు, రక్షణ అవసర మైన వితంతువులు, భర్తృపరిత్యక్తలకు సహాయపడేందుకు ఈ కేంద్రాలు ఉద్దేశించ బడ్డాయి. హైదరాబాదు, అనంతపురం, కన్నాపురంలలో మూడు సర్వీసుహోము

లలో శిక్షణ ఉత్పత్తి కేంద్రాలు, పిల్లల విభాగాలు 1961-62లో ఏర్పాటు చేయ బడ్డాయి. ఈ పథకంక్రింద, ప్రణాళికా కాలంలో నాలుగు ఉత్పత్తి యూనిట్లు, రెండు పిల్లల విభాగాల ఏర్పాటు లక్ష్యంగా పెట్టుకోబడింది. 1963-64లో ఈ లక్ష్యం సాధించబడింది.

2. బాలగృహాలు :—7-18 సంవత్సరాల వయోవర్గంలోని అనాథలు, దిక్కు-లేనివారు అయిన బాలలకు రక్షణ కల్పించే నిమిత్తం ఈ కేంద్రాలు ఉద్దేశించ బడ్డాయి. ఈ కేంద్రాల్లో పిల్లల పోషణ జరుగుతుంది. స్థానికంగా వున్న విద్యా సంస్థలలో వీరికి విద్యాసౌకర్యాలు కలిగించబడతాయి. ఇటువంటి పిల్లలకోసం 15 కేంద్రాలు ప్రారంభించబడ్డాయి. 1964-65లో మరొక కేంద్రం ప్రారంభించ డానికి ప్రతిపాదించబడింది. ప్రతి కేంద్రంలోను 35 మంది ఉంటారు. 1964-65 ఈ కేంద్రాలలో అదనంగా 10 మందిని చేర్చుకోవాలని ప్రతిపాదింప బడింది.

3. బాలవిహారాలు :—బీదపిల్లలకు వారి గృహాలలో వినోద, సాంస్కృతిక కార్యకలాపాలు ఉండవు. వీరికి వినోద, సాంస్కృతిక కలాపాలను ఏర్పాటు చేయడానికి ఈ సంస్థలు ఉద్దేశించబడ్డాయి. బాలవిహారాలలో ప్రొద్దుటి వేళల్లో ప్రీ-బేసిక్ తరగతులు నిర్వహింపబడుతుంటాయి. మూడవ ప్రణాళికాకాలంలో 28 బాలవిహారాలను ప్రారంభించడానికి ప్రతిపాదించబడింది. ఇందులో 21 బాలవిహా రాలు అప్పుడే ప్రారంభించబడ్డాయి. మిగతా 7 బాల విహారాలను 1964-65లో ప్రారంభించడానికి ప్రతిపాదింపబడింది. ప్రతి బాలవిహారంలోను చేర్చుకోబడే బాలలసంఖ్య 50.

4. క్రెచ్-ప్రీ బేసిక్ తరగతులు:—పనులకు వెళ్ళే స్త్రీలు తమ పసిపిల్ల లను ఈ కేంద్రాలలో విడిచి తమ పనులకు వెళ్లేందుకు అనువుగా ఈ కేంద్రాలు ప్రారంభించబడ్డాయి. పగటివేళల్లో పసిపిల్లలు ఈ కేంద్రాలలో కనిపెట్టబడి వుంటారు: ఆరేళ్ళకు లోపు పిల్లలకు ప్రీ-బేసిక్ తరగతులు నిర్వహింపబడతాయి. ఇంతవరకు ఇటువంటి కేంద్రాలు ఆరు ప్రారంభించబడ్డాయి. ఇందులో రెండు గిరి జనప్రాంతాల్లో ఉన్నాయి. ప్రతి సంస్థలోను ఉండే పిల్లల సంఖ్య 80.

5. సాంఘిక సంక్షేమ సంస్థలకు గ్రాంటు-ఇన్-ఎయిడ్ :—స్త్రీలు, పిల్లలు, అవిటివారిసంక్షేమంపట్ల పాటుపడుతున్న అనధికార సాంఘికసంక్షేమ సంస్థలకు ఈ పథకంక్రింద గ్రాంట్లు ఇవ్వబడతాయి. సహాయమవసరమైన బీద స్త్రీలకు కూడ వారు స్వయంపోషకత్వం వహించేనిమిత్తం వస్తురూపేణా, ధన రూపేణా సహాయం చేయబడుతుంది.